నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

బైకును ఢీ కొట్టిన కారు.. ఇద్దరికీ తీవ్ర గాయాలు



నవతెలంగాణ - నడికూడ

మండలంలోని ధర్మారం గ్రామ శివారులో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బొల్లం రాజకుమార్, సరిత లను అతివేగంతో వచ్చి కారు ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వరంగల్ కు చెందిన బొల్లం రాజకుమార్ సరిత వరంగల్ నుండి చల్లగరిగే గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. ఈ క్రమంలో ధర్మారం గ్రామ శివారులో వెనుకనుండి వస్తున్న కారు యజమాని భోగే రాజమల్లు అతివేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. స్థానికులు గమనించి పోలీస్ వారికి సమాచారం అందజేసి తీవ్ర గాయాలపాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హనుమకొండ ఏసీపీగా దేవేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జనగామ డివిజనల్ ఏసీపీగా విధులు నిర్వహించిన దేవేందర్ రెడ్డి ప్రభు త్వ ఉత్తర్వుల మేరకు హనుమకొండ డివిజనల్ ఏసీపీగా బుధవారం బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.



నియామక ఉత్తర్వుల కోసం..

- తరలివెళ్లిన ట్రైనీ కానిస్టేబుళ్లు
- నిరంతరం సేవలందించాలి : కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు తీసుకోవడానికి వరంగల్ నుండి ట్రైనీ కానిస్టేబుళ్లు బుధవారం ఉదయం హన్మకొండ కమిషనరేట్ నుండి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. తొలుత వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ కలెక్టర్ పి ప్రావీణ్య వారిని అభినందించారు. అనంతరం వారి బస్సును జెండా ఊపి పంపించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ చట్టాన్ని పరిరక్షించే అధికారులుగా పోలీసుశాఖలో అడుగిడుతున్నారన్నారు. నేటి నుండి మీకు క్రమశిక్షణ కూడా జీవితంతో అలవడుతుందన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాలకు చెందిన 982 మంది అభ్యర్థులున్నారని, ఇందులో సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, ఎక్సైజ్, జైలు వార్డర్స్, పోలీసు ఐటీ కమ్యూనికేషన్‌లకు చెందిన వారున్నారని తెలిపారు. అనంతరం వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన వారంతా ప్రజలకు నిరంతరం సేవలందించాలని ఉద్బోధించారు. విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే, రాధికా గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు డీసీపీలు సంజీవ్, ఏసిపిలు సురేంద్ర, అనంతయ్య ఆర్ఐలు స్పర్జన్, శ్రీధర్‌తోపాటు ట్రైనింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పోరాటాల ద్వారానే హక్కుల సాధన

- 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాధవి
- కాశిబుగ్గ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

పోరాడి సాధించుకున్న తమ హక్కుల సాధన కోసం కార్మికులు సంఘటితంగా పోరాడాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు కాసు మాధవి పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఈనెల16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మికులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ నుండి బాలాజీ నగర్ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కాసు మాధవి పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని మండిపడ్డారు. ఇప్పటికైనా రద్దు చేసిన కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఎం కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి ఎండి బషీర్ మాట్లాడుతూ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఐటీయూ పోరాటాలకు సిపిఎం మద్దతు ఇస్తుందన్నారు. కార్మిక సంఘాల నాయకులు రవిరాకుల ప్రసంగి, చిలువేరు సుస్మిత, జన్ను ప్రవీణ్, జన్ను చిట్టి, ఏనుగంటి రాజలింగం, సంగం శ్రీనివాస్, ఎస్.కె పాషా, జనగాం నాగరాజు, కంది రవి, లాడే శివాజీ, గౌస్ పాషా, మంజుల, ఉమా, అనిత, సమ్మక్క, రాజు, రమేష్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

నర్సంపేట : కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి ఈ నెల 16న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. బుధవారం పట్టణంలో బీఆర్‌టీయు, సీఐటీయు, ఏఐటీయుసీ, ఏఐఎఫ్‌టీయు(న్యూ) ఆధ్వర్యంలో వ్యవసాయ గ్రేన్ మార్కెట్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరాణ వర్తక సంఘం, ఐరన్ అండ్ హార్డ్వేర్, ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రతినిధులకు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, సీఐటీయు జిల్లా కార్యదర్శి అనంతగిరి రవి, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ ఢిల్లీలో రైతులపై దాడిని తీవ్రంగా ఖండించారు. కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు చేపడుతున్న సార్వత్రిక సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు కందికొండ రాజు, నాగులు, జనార్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



రైతు సంఘాల ధర్నా

వరంగల్ : ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమ సమయంలో మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం ఢిల్లీకి బయ లుదేరిన రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం సైనికుల తో రైతులపై దాడి, అక్రమ అరెస్టులను నిరసిస్తూ బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రైతు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. సంయు క్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ ఈనెల 16న భారత్ బందుకు పిలుపునిచ్చిందని జయప్రదం చేయాలని కోరారు. వాణి జ్య వ్యాపార సంస్థలు సహక రించాలని కోరారు. ఎస్‌కేఎం నాయకులు రాచర్ల బాలరాజు, సోమిడి శ్రీనివాస్, వీరగోని శంకరయ్య, ఎండి ఇస్మాయిల్, సూదమల్ల భాస్కర్, నర్రా ప్రతాప్, ఎలకంటి రాజేందర్, ఓదెల రాజయ్య, సింగతి మల్లికార్జున్, ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి : ఐఎన్టీయూసీ

వరంగల్ : దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్ అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ మున్సిపల్ వార్డ్ ఆఫీస్ ఎదుట ఆల్ ట్రేడ్ యూనియన్ అధ్వర్యంలో బుధవారం సమ్మె పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. 16న ఉదయం10:30 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పోచమ్మమైదాన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని, పెద్ద ఎత్తున తరలి వచ్చి సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. సీఐటీయూ మున్సిపల్ రాష్ట్ర కార్య దర్శి జన్ను ప్రకాశ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, దయాకర్, గ్రేటర్ మున్సిపల్ సంఘం అధ్యక్షులు పాశం రవి తదితరులు పాల్గొన్నారు.

గవిచర్లలో కరపత్రం విడుదల

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరిగే దేశ వ్యాప్త బందు, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని నగరంలోని గవిచర్ల క్రాస్ జంక్షన్ సెంటర్లో బ్రిక్స్ అండ్ ట్రాక్టర్ వర్కర్స్ యూని యన్, ఆధ్వర్యంలో బుధవారం కార్మిక నాయకులు బన్న నర్సింగం కర పత్రం విడుదల చేసారు. రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలలుగా పోరాటం చేసిన ఫలితంగా ప్రభుత్వం దిగివ చ్చిందని అన్నారు. ఐఎఫ్‌టీయూ నగర ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేం దర్, నాయకులు సాంబయ్య, చంద్రయ్య, బాబు, ఐలయ్య మల్లేష్,దయాకర్ తదితరులు పాల్గొన్నారు

విజయవంతం చేయాలి : రైతు సంఘం

పర్వతగిరి : ఈ నెల 16 న జరిగే దేశ వ్యాప్త గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కు వ్యతిరేకంగా రైతులు నల్ల చట్టాలు రద్దు పరచాలని 13 నెలలుగా ఉద్యమం చేసినప్పటికీ కాలయాపన చేస్తున్నారన్నారు. విద్యుత్ బిల్లును రద్దు చేయాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకోవట్లేదన్నారు. రైతు కార్మిక సంఘాలు ఎలాంటి నిరసనలు చేయకుండా దాడులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. కార్పోరేట్ శక్తులకు రానున్న రోజులలో ఈ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా వారి చేతిలోకి వెళ్లిపోయే అవకాశం ఉన్నదని అన్నారు. భారత్ బంద్ విజయవంతం చేయాలని కోరారు. మండ లంలోని కొంకపాక శివారులో కేఎస్ఆర్ రైస్ మిల్లు హమాలీ, రైతు సంఘం, కార్మిక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, అందరూ తరలిరావాలని కోరారు. హమాలి సంఘం నాయకులు వీరన్న, శంకరన్న, లాలు, చేరాలు, వీరమల్లు, మల్లయ్య, ఐలన్న, ఉప్పలయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 దేశవ్యాప్తంగా నిర్వహించు కార్మిక సమ్మె గ్రామీణ బందును విజయవంతం చేయాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు పిలుపునిచ్చారు. నెక్కొండ మండల కేంద్రంలో ట్రాన్స్పోర్ట్ హమాలీల ఆధ్వర్యంలో బంధు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల్లో చిక్కుకున్న నాలుగు కోడుల విధానాన్ని రద్దు చేసే వరకు కార్మిక పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేస్తూ కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు సెక్టార్‌లో ఎనిమిది గంటల పని విధానాన్ని గాలికి వదిలేసి ఎట్టి చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. రామారావు శ్రీమన్నారాయణ, తాటికాయల యాకయ్య, దంతాల వెంకన్న, వీరమల్లు, ఈదునూరి నవీన్ష,న్ను రాజు, బాకీ అనిల్, యాట యాకయ్య, వీరన్న, యాదగిరి, సురేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్ స్పైర్ అవార్డుకు ఎంపిక

నవతెలంగాణ -నెక్కొండ

మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని ఆర్డీఎఫ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మూడు ముఖేష్, బానోత్ కల్యాణి రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ అవార్డుకు ఎంపికయ్యారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరాలు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అవార్డుకు ఎంపిక అవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరాలు, కోఆర్డినేటర్ బాబురావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ కరాటే పోటీల్లో 'కివి' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 10,11వ తేదీలలో హైదరాబాదులోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్న కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బంగారు, వెండి పథకాలను సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కరీమాబాద్ లోని కివి పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఇతర దేశాలతో పాటు మన దేశంలోని 15 రాష్ట్రాల నుండి సుమారు 2500 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈపోటీలో పాల్గొన్న కివి పబ్లిక్ స్కూల్ కు చెందిన వరుణ్ కుమిటీ విభాగంలో బంగారు పతకం సాధించగా, కటాస్ విభాగంలో యోజిత్, యతీశ్వర్ లు వెండి పథకాలను సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సతీష్ మూర్తితో పాటు వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, పీఈటీలు రాజు, ప్రకాష్ కరాటే కోచ్ లు సతీష్, రణదీప్ లు అభినందించారు.

వడ్డేపల్లి రైల్వే గేట్ మూసివేత

నవతెలంగాణ-నయీమ్‌నగర్

కాజీపేట రైల్వే స్టేషన్ పరిధిలోని వడ్డేపల్లి రైల్వే గేటును పర్మినెంట్‌గా మూసి వేస్తున్నామని రైల్వే అధికారులు బుధవారం ప్రకటనలో తెలిపారు. వడ్డేపల్లి నుండి ఉనికి చర్లకు లో వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే గేటును నెంబర్ -1 ను మూసి వేస్తున్నామని, దీనికి ప్రత్యాయంగా దక్షిణ మధ్య రైల్వే వారు రైల్వే గేట్ స్థానంలో నూతనంగా ఆర్‌ఓబీని నిర్మించినట్లు తెలిపారు. ఇటుగా వెళ్లేవాహనాలు ఆర్‌ఓబీ మీదుగా వెళ్లాలని కోరారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు

- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మిషన్ భగీరథ ఇంట్రా గ్రిడ్, పంచాయతీ అధికారులతో జిల్లాలో తాగు నీటి సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ఏడు మండలాల్లో పాలేరు నుంచి రాయపర్తి నర్సంపేట మండలాలకు, ధర్మసాగర్ నుండి పర్వతగిరి, వర్ధన్నపేట మండలాలలో పరకాల సిగ్మెంట్లో సంగెం, గీసుకొండ, మండలాలు మిషన్ భగీరథ ద్వారా సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఈలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. అన్ని గ్రామాలలో వెంటనే బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ చేయించాలని ఆదేశించారు. త్రాగు నీటిని వృధా కాకుండా గ్రామాలలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలతో అవగాహన కల్పించాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మిషన్ భగీరథ ఎస్సీ రాములు, ఈఈ వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





పర్వతగిరి ఎంపీడీఓగా శంకర్

నవతెలంగాణ - పర్వతగిరి

పర్వతగిరి ఎంపీడీవోగా మాలోతు శంకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో సంతోష్ కుమార్ సూర్యాపేట జిల్లాకు బదిలీ కాగా, అతని స్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఎంపీడీవో గా పనిచేసిన శంకర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఆయనకు సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

ఖానాపురం ఎంపీడీవోగా ఈగల భారతి



నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపురం ఎంపీడీఓగా ఈగల భారతి బుధవారం బాధ్య తలు చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గతంలో ఎంపీడీవోగా విధులు నిర్వర్తిం చిన సుమన వాణి ములుగు జిల్లాకి బదిలీ కాగా.. డిప్యూ టేషన్ పద్ధతిలో చెన్నారావుపేట మండలంలో విధులు నిర్వర్తించిన ఈగల భారతి గురువారం యధాస్థానమైన ఖానాపురం మండలానికి బదిలీ చేయడంతో ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు.

రెవెన్యూ మేళాతో కానరాని స్పందన

- ఏడు దరఖాస్తులు మాత్రమే స్వీకరించిన అధికారులు

నవతెలంగాణ-వరంగల్

మూడు వారాల నుండి బల్దియా కార్యాలయంలో వివిధ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ మేళా నిర్వహిస్తున్నారు. దీంతో ప్రజల సమస్యలు పరి ష్కారం దిశగా అడుగులు పడతాయనుకుంటే నిరాశే మిగులుతోంది. ప్రజలకు మాత్రం నమ్మకం లేక రెవిన్యూ మేళాకు స్పందన కరువవుతోందని పలువురు చర్చించుకుంటున్నారు. బల్దియా లో రెవెన్యూ పన్నుల సమస్యల మేళా ,రెవెన్యూ సంబంధ సమస్యలపై 7 దరఖాస్తుల మాత్రమే రావడం గమనర్హం. ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్నుల(టాక్స్) మేళా నిర్వహి స్తున్నామ నూతన ఇంటి నిర్మాణం ఇంటి పన్ను, ఇంటి పన్ను సవరణ, ఇంటి యజమాని పేరు సవరణ,ఇంటి నెంబర్ సవరణ, ఖాళీ స్థలానికి పన్ను విధింపు, ఖాళీ స్థలం పన్ను నుండి ఇంటి పన్ను మార్పు తదితర సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని అధికారులు తెలుపుతున్నారు. కాగా ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రెవెన్యూ మేళా పై అనాసక్తి చూపుతున్నట్లు సమాచారం.



17న ఉచిత వైద్య, క్యాన్సర్ శిబిరం : డాక్టర్ జన్ను పరంజ్యోతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశాయిపేట ఓయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 17న జన్ను పరంజ్యోతి ఫౌండేషన్, మన అమెరికా తెలుగు సంఘం (మాటా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జన్ను పరంజ్యోతి అన్నారు. బుధవారం ఓయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరంజ్యోతి మాట్లాడారు. క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్న వ్యాధిగ్రస్తుల సంఖ్య మాత్రం తగ్గడం లేదని అన్నారు. క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ప్రారంభోత్సవానికి మంత్రి కొండా సురేఖ, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం మాటా వ్యవస్థాపక సలహాదారు సామల ప్రదీప్ మాట్లాడుతూ మాటా ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఉచిత నేత్ర, శస్త్ర చికిత్సలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



IN THE COURT OF THE I ADDL. DISTRICT JUDGE AT WARANGAL
E.P.NO. 337 OF 2023
IN
ARB NO. 05 OF 2011

Between:-
Shriram City Union Finance Limited.. ...DHR
And
Gugulothu Veeranna and others ...JDR

R2) Sitharam Ajmeera, S/o. Kasana, Occ: Superviser at Madikonda PHC, Hanamkonda Dist. # : Gundlapahad, Medapally, Nallabelly(M), Warangal(D)

Where DHR Company above E.P for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you, these to give you notices that you are to appear before this court in person or by a pleader on this **23rd day of February, 2024 At 10.30 A.M.** To show cause why execution should not be granted.

// BY ORDER OF THE COURT //
NALLELLA SURENDER
NALLELLA SUHAS
Date:13-02-2024 **Advocate for Dhr.**

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT WARANGAL
O.S. NO. 1875 OF 2022

Between:
Union Bank of India ... Petitioner
AND
J. Rathna and two others ... Respondents

NOTICE

To
(D3) NAMOJU VENKATA CHARY, S/o. Not known to the Plaintiff, Age : about 48 years, Occu : Business, R/o. H No. : 16-10-1154, Shiva Nagar, Warangal District, Telangana.

Please take notice that, whereas the above named Petitioner has filed the above OP against the respondent for accident case and the same was posted for your appearance in the above suit i.e., O.S. No. 1875 of 2022 on the file of II ADDL. Junior Civil Judge At Warangal and the same is posted on 20-02-2024 at 10.30am for your appearance before the Hon'ble Court, either personally or through the Advocate, failing which the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//
Sd/-
CHAKILAM UPENDER, ADVOCATE,
H.No:8-7-103, Opp: Govindrajula Gutta, Girmajipet Warangal District.

కరాటే పోటీలలో ఆర్‌డిఎఫ్ రోళ్లకల్ విద్యార్థులు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని ఆర్‌డిఎఫ్ రోళ్లకల్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఈనెల 11న వైజాగ్‌లో జరిగిన శాటోకాన్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్- 2024లో పాల్గొన్నారు. అందులో 3 గోల్డ్ మెడల్, 4 సిల్వర్, 1బ్రౌన్ మెడల్ సాధించారు. అలాగే ఎ అభినవ్, జె.వివేకులు ఏప్రిల్ 26న దుబాయిలో జరిగే ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌కు ఎంపికయ్యారు. బుధవారం పాఠశాల హెచ్‌ఎం భాష బోయిన రాములు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే పీఈటి బి రమేష్, అసిస్టెంట్ హెచ్‌ఎం రమేష్, ప్రైమరీ ఇన్‌చార్జి జె బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.



విరబూసిన 'పెర్షియన్ కార్పెట్ కాక్టస్'

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కోమనేని రఘు ప్రకతి వనంలో పెర్షియన్ కార్పెట్ కాక్టస్ పుష్పం బుధవారం విరబూసింది. ఈ పువ్వును శాస్త్రీయంగా ఎడిత్‌కోలియా గ్రాండిస్ అని పిలుస్తారని, ఈ రకం మొక్కలు ప్రపంచవ్యాప్తంగా ఎడారి తోటలలో అలంకారంగా సాగు చేస్తారు. 2018 లో గుజరాత్ నుంచి తన మిత్రుడు పంపించా డని, మొదటి సారిగా 2020లో పువ్వులు పూసాయని, నాలుగేళ్లకు బుధవారం రెండు పువ్వులు పూసాయని రఘు తెలిపారు. ఇది చాలా అరుదైన పుష్పమని, చూడడానికి చుట్టుపక్కల గ్రామస్తులు తరలివచ్చినట్లు తెలిపారు.



నల్లబెల్లి ఎంపీడీఓగా జి నరసింహమూర్తి

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీవో గా జి నరసింహమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో విజయ్ కుమార్ బదిలీపై సోమవారం వెళ్లిపోయారు. కార్యాలయ సిబ్బంది, పలువురు నూతన ఎంపీడీవోకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.





క్రీడాకారులకు అండగా ఉంటా...

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం

నవతెలంగాణ - హన్మకొండ

క్రీడాకారులకు అండగా ఉంటామని, నాలుగేండ్లుగా వరంగల్ పశ్చిమ నియోజవర్గంలో కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్ షిప్ నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బుధవారం క్రికెట్ టోర్నీ ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలనలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి ప్రోత్సాహం అందించామని అన్నారు. కాగా టోర్నీలో 26 జట్లు పాల్గొన్నాయి. 11 వ డివిజన్ 63వ డివిజన్ మధ్య మ్యాచ్‌ను దాస్యం వినయ్ భాస్కర్ టాస్ వేసి ప్రారంభించారు



హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలోని కేయూసీ పెగడపల్లి డబ్బాల క్రాస్ వద్ద శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ స్థల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 21 అడుగుల హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలురావు పద్మ బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, 2వ డివిజన్ కార్పొరేటర్ రవినాయక్ హాజరయ్యారు. 21 అడుగుల హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠానకు పలువురు విరాళం అందజేస్తామని అన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతం చేసేందుకు కమిటీ సభ్యులకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ స్థల పరిరక్షణ సమితి సభ్యులు, శ్రీనివాస్, బీజేపీ నాయకుడు చాడ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు నరేడ్ల శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు నల్ల సత్య నారాయణ, ఆలయ పూజారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



భాషా నైపుణ్యాలను మెరుగుపర్చాలి : ఎంఈఓ

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులలో భాషా నైపుణ్యాలను మెరుగుపర్చాలని ఎంఈఓ రాంకిషన్‌రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని ఎల్లాపూర్ మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్‌లో హనుమకొండ ఆంగ్లభాషోపాధ్యాయుల సంఘం (ఎల్టా) ఆధ్వర్యంలో సరోజినీనాయకుడు జయంతిని పురస్కరించుకొని జిల్లా స్థాయి స్పెల్ విజర్డ్, డ్రామా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రస్తుతం ఆంగ్ల భాషా నైపుణ్యాలు చాలా అవసరమన్నారు. ఇటువంటి పోటీలను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులలో భాషానైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. హసన్‌పర్తి మాంటిస్సోరి ప్రైమ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 20 పాఠశాలల నుంచి నాటికలు, 22 పాఠశాలల నుంచి స్పెల్ విజర్డ్ పోటీలలో మండల స్థాయి విజేతలుగా నిలిచారని తెలిపారు. వీరిలో స్పెల్ విజర్డ్‌లో జెడ్పీఎస్ఎస్ గట్ల నర్సింగాపూర్, టీఎస్ఎంఎస్ ముల్కనూరు విజేతలుగా నిలిచారని తెలిపారు. నాటిక పోటీలలో జెడ్పీఎస్ఎస్ పంథిని, టీఎస్ఎంఎస్ ఎల్కతుర్తి విజేతలుగా నిలిచారన్నారు. వీరు ఫిబ్రవరి 17వ తేదీన జరిగే పూర్వపు వరంగల్ జిల్లా స్థాయిలో పాల్గొంటారన్నారు. బహుమతి ప్రధానంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్స్ రాధ, సునితలు రూ.6వేల నగదు బహుమతి ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొక్కుల సంపత్, డాక్టర్ రవికుమార్, వాసు, రాము, శ్రీధర్, సదాశివరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జి.రమణారెడ్డి, రోజారాణి, సుజాతదేవి, తదితరలు పాల్గొన్నారు.

కబ్జాకోరుల నుండి ప్రభుత్వ భూమి కాపాడాలి

- కాజీపేట తహసీల్దార్‌కు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



పేదలు గుడిసెలు వేసుకున్న ప్రభుత్వ భూమిని భూ బకాసు రుల నుండి కాపాడాలని సీపీఎం వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం కాజీపేట మండలం తహసీల్దార్ బాఉ సింగ్‌కు వినతి పత్రం అందజే శారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య పాల్గొని మా ట్లాడారు. శాయంపేట శివారు కరీమాబాద్ ఏరియా రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో హాస్టల్ వెనకాల ఉన్న 30గుంటల ప్రభు త్వ భూమిలో రెండు సంవత్సరాల క్రితం పేదలు గుడిసెలు వేసుకొని నివసి స్తున్నట్టు చెప్పారు. ఎవరు లేని సమయంలో మహిళలపై దాడి చేసి గుడి సెలన్నీ కూల్చి దొంగ పట్టా చేయించుకున్నారని అన్నారు. వెంటనే పరిశీ లించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 495 లో అబ్బాస్ పేరు లేదన్నారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి పేదలకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, సీపీఎం నాయకులు గుణాల ప్రభాకర్, ఉపేందర్, స్వరూప, వినోద భీమ్రాజ్, హజ్జారి కోమల, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ భారత్‌బంద్‌కు విద్యార్థి సంఘాల సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-హనుమకొండ/ఎన్జీవోస్ కాలనీ

ప్రధాని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న కార్మికులు, కర్షకులు నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంద్ కు వామపక్ష విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. బుధవారం హన్మకొండలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, ఐఏఎస్బి జిల్లా నాయకులు నితిన్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్ సావిత్రి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహారావు పాల్గొని మాట్లాడారు. విద్యారంగాన్ని మోడీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించి ప్రైవేట్ ,కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కట్టబెడుతున్నదని అన్నారు. విద్యారంగంలో శాస్త్రీయ,ప్రజాస్వామ్య, సోషలిస్టు భావాలను తొలగించి అశాస్త్రీయ, మూఢనమ్మకాలను చేరుస్తూ విద్య వ్యవస్థను కాషాయీకరించే కుట్రలకు పాల్పడుతున్నదని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలన్నారు. జాతీయస్థాయిలో పరిశోధక విద్యార్థులకు ఇవ్వవలసిన ఆర్ జె ఎన్ఎఫ్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ లాంటి ఫెలోషిప్పులను కుట్రపూరితంగా కుదించారన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ ,ముస్లిం ,మైనారిటీ విద్యార్థులను ఉన్నత



విద్యకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా మోసం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని అన్నారు. మోడీఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చకుటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వేల్పుల ప్రసన్న కుమార్, పీడీఎస్‌యూ నగర కార్యదర్శి డి రంజిత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జిల్లా నాయకులు ప్రణీత్, ఉదయ్, సందీప్, రాకేష్, రాజ్‌కుమార్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త కార్మిక సమ్మె జయప్రదం చేయాలి

నల్లబెల్లి : కార్మిక, వ్యవసాయ హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెనుకకు తీసుకోవాలని ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియాల మనోహర్, రైతు సంఘం నాయకులు అన్నారు. దేశవ్యాప్త బందుకు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, పిలుపునివ్వగా మండలంలోని వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బందును పాటిస్తామని ముందుకు వచ్చినట్టు తెలిపారు. దేశంలోని కొన్ని వర్గాల ప్రజలపై జీఎస్టి, నిత్యవసర సరుకుల ధరల అదుపు, రైతుల పంటలకు కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించడం, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గింపు వాటిపై జీఎస్టి పన్ను తగ్గించాలని, రైతులకు మద్దతు ధర చట్టం చేయలేదని, తదితర వాటిపై బంద్‌కు పిలుపునిచ్చారని అన్నారు. సిఐటియు నాయకులు భయ్యా కుమార్, రైతు సంఘం నాయకులు రంగారావు లింగయ్య, నారాయణస్వామి, రవి, సారయ్య, ఇతర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

కులాంతర వివాహితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి,
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ- హన్మకొండ

కులాంతర వివాహాలు చేసుకున్న వారిని ప్రభుత్వం ఆదుకుని ప్రోత్సహించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. బుధవారం రాంనగర్‌లోని జిల్లా కార్యాలయంలో ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కులాంతర వివాహాలు చేసుకున్న పలువురిని ఘనంగా సన్మానించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నేటికీ దేశంలో కులాంతరాలు, సామాజిక వెనుకబాటుతనం, అంటరానితనం, వివక్ష కొనసాగుతున్నాయని అన్నారు. వీటికి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఇప్పటికీ కుల దురంకార హత్యలు కొనసాగుతున్నాయని, కులాంతర వివాహం చేసుకున్న జంటలను నిర్దాక్షిణ్యంగా చంపడం వంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇవి ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అని, ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం



ప్రోత్సాహకంగా రూ.2లక్షల50వేలు ఆర్థిక సహాయం చేసి పూర్తి రక్షణ ప్రభుత్వమే కల్పించాలని కోరారు. కేవీపీఎస్ చేసే పోరాటంలో అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్, రజక సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ ,కులాంతర వివాహం చేసుకున్నవారు ఇస్లావత్ రవీందర్, తదితరులు పాల్గొన్నాయి.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న ఎంఈఓ

- ఎంఈఓ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

నవతెలంగాణ - హన్మకొండ

హనుమకొండ నగరంలోని ప్రైవేట్, కార్పొరేటు విద్యాసంస్థలకు హనుమకొండ ఎంఈఓ రామ్ కిషన్ రాజు కొమ్ము కాస్తున్నారని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం హన్మకొండ ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అయినా ఎంఈఓ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై గతంలో వినతి పత్రలిచ్చినా స్పందన లేదన్నారు. నగరంలో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారన్నారు. ఇప్పటికైనా డీఈఓ స్పందించి ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని



కోరారు. లేదంటే జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జస్వంత్ ఉదయ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

సాధన దిశగా కృషిచేస్తే విజయం తథ్యం

- చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-సుబేదారి



విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషి చేస్తే విజయం తథ్యమని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం జులైవాడ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు వ్యక్తిత్వ వికాసం, రాబోయే పరీక్షలు సన్నద్ధతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు ఎల్ రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. భవిష్యత్ లో ఎదగాలంటే విద్యార్థి దశ ప్రధానమని అన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సమాజ హితం కోరే వారుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ రమాదేవి, సఖి వన్ స్టాప్ కేంద్రం లీగల్ అడ్వైజర్ శ్రీదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత, కేస్ వర్కర్ వినీల, వార్డెన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.NO.268 OF 2023

Between:
Erukulla Sukanya & Others ...Plaintiffs
And
Bank of Baroda, Kadipikonda Branch, Rep.by Its Branch Manager & Others ...Defendants

NOTICE

To
Defendant No.3
To Whom-so-ever it may concern

Whereas the above named plaintiffs have Instituted the above suit for the relief of declaration. All the concerned/persons interested or having any objections in respect of the suit claim are hereby summoned to appear in the Hon'ble Court in person or by a pleader/Advocate duly instructed and able to answer all the material questions relating to the suit or who shall accompanied by some person able to answer all such questions on 29th April, 2024 at 10:30 a.m., In the forenoon, to answer the claim and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce in the said day all documents in your possession or power upon which you base your defence or claim for set off or counter claim, you shall enter such documents in list to be annexed to the written statement.

Take notice that in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

(By order of the Hon'ble Principal Junior Civil Judge, at Hanumakonda)

Sd/-
K.VENKATESHWARLU
Y.KRISHNA,
Advocates,
H.No.8-3-10,
Mahendra Street, Warangal
9849571327 &
Date:14-02-2024 9848446227

రాష్ట్ర, జిల్లాస్థాయిలో వేలేరు విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీలో ఎం ఐశ్వర్య, ఆర్ రోహిత్ గోల్డ్ మెడల్స్, హనుమకొండ జిల్లా స్థాయి ఎలక్షన్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ ప్రోగ్రాం (ఎస్వీఈఈపి) పోటీలలో పల్లా సాహిత్య ప్రథమ స్థానంలో గెలుపొందారు. బుధవారం హెచ్ఎం జి రాజన్న, ఉపాధ్యాయులు కలిసి సదరు విద్యార్థులను అభినందించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాలో జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర షోటో ఖాన్ కరాటే టోర్నమెంట్ బాలికల విభాగంలో ఎం ఐశ్వర్య, బాలుర విభాగంలో ఆర్ హర్షిత్ గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు. హన్మకొండ జిల్లా స్థాయి ఎలక్షన్ అవేర్నెస్ కోసం ఎస్వీఈఈపి పద్య రచన పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన పల్లా సాహిత్యకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రూ.5000 బహుమతిని



పంపించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలు చదువుతోపాటు క్రీడా పోటీలలో రాణిస్తారని తమ పాఠశాల విద్యార్థులు రుజువు చేశారన్నారు. అలాగే ఉపాధ్యాయులు ఉమాదేవి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ వీరయ్య, జ్ఞానేశ్వర్, దయాకర్, బొల్లం కుమారస్వామి, ప్రేమ్ చంద్, పోతుల ఉమాదేవి, రాధిక, తబిత, సౌందర్య, సీఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్, ఐఈఆర్పి స్నేహలత, పాఠశాల సిబ్బంది ఓంప్రకాష్, అంకుశావళి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్‌లో శ్రీవాణి ప్రతిభ

నవతెలంగాణ - శాయంపేట



మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వనం శ్రీవాణి ఇటీవల జరిగిన సైన్స్ ఫెయిర్‌లో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. జిల్లా స్థాయిలో ఆన్లైన్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో ఉపాధ్యాయుల కేటగిరిలో ఆరేపల్లికి చెందిన ఉపాధ్యాయురాలు వనం శ్రీవాణికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ బహుమతి అందుకోవడం జరిగింది. స్థానిక ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు శ్రీవాణిని అభినందించారు.

హన్మకొండ నూతన ఏసీపీని కలిసిన 'విక్టరీ బాబు'

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



హన్మకొండ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన కొత్త దేవేందర్ రెడ్డిని బుధవారం హన్మకొండ ఏసీపీ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగాల విక్టరీబాబు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలోనడికుడకుమార్, వల్లపు రవికుమార్, కొండేటి హరీష్ టోనీ, తదితరులు పాల్గొన్నారు.

టెన్నికాయిట్ జాతీయస్థాయిలో బండారి పూజ ప్రతిభ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన బండారి పూజిత జాతీయ అండర్-18 జూనియర్ టెన్ని కైట్ పోటీల్లో నాలుగవ స్థానంలో నిలిచి మెరిట్ సర్టిఫికెట్ పొందింది. రాజస్థాన్ రాష్ట్రంలో కరాలి పట్టణంలో జరిగిన 41 జూనియర్ జాతీయ టెన్నికైట్ ఛాంపియన్షిప్ 2023-24. జాతీయ అండర్ 18 పోటీల్లో పూజిత నాలుగో స్థానంలో నిలిచింది. బుధవారం గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర ప్రముఖులు, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నాలుగో స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అవరోదించాలని కోరారు.

'రజిని'కి డాక్టరేట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ హ్యూమన్ రిసోర్స్ మానేజ్మెంట్ విభాగ పరిశోధకురాలు రజని బిల్కురికి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు, బిల్కురి 'గ్రీవెన్స్ ప్రొసీజర్ ఇన్ సింగరేణి కాలిరీస్ కంపెనీ లిమిటెడ్ ఎ స్టడీ' అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు పి.మనోహర్ రావు పర్యక్షణలో పరిశోధన పూర్తి చేసారు. ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన రజనికి డాక్టరేట్ రావడంతో పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

ఇన్‌స్పెక్టర్ సురేష్‌ను కలిసిన ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్

నవతెలంగాణ-హసన్‌పర్తి



నూతనంగా హసన్‌పర్తి పోలీసు ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ బుధవారం పోలీసు స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టులు శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రమాదాల నివారణకు పోలీసులకు పూర్తి సహాయ సహ కారాలు అందించాలన్నారు. పోలీసులు ఎల్లప్పుడు ప్రజల రక్షణ కోసం పనిచే స్తారని తెలిపారు. నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించేందుకు జర్నలిస్టులు కృషి చేయాలన్నారు.

డీపీఓకు శుభాకాంక్షలు : జీపీ కార్యదర్శుల సంఘం

నవతెలంగాణ-దామెర



హనుమకొండ డీపీఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీలక్ష్మీ రమాకాంత్ పరకాల డివిజన్ పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన షర్ఫుద్దీన్‌కు గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం శుభాకాంక్షలు తెలిపింది. బుధవారం వారని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమ కొండ జిల్లా కార్యదర్శిల సంఘం అధ్యక్షులు జనగాం అశోక్, ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, జేపీసీ అధ్యక్షులు పూర్ణచందర్, బైరి శ్రీనివాస్, పరకాల డివిజన్ అధ్యక్షులు మనోహర్, ఎండి రఫీ కార్యదర్శులు శివ, రాజు నాయక్, అనంతరెడ్డి, భాస్కర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మహబూబాబాద్-జనగామ
గురువారం ఫిబ్రవరి 15, 2024 www.navatelangana.com

వాటర్ ప్లాంట్‌లను పరిశుభ్రంగా ఉంచాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

వాటర్ ప్లాంట్‌లను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని చమన్ ఏరియా 13, 16వ వార్డుల్లో శానిటేషన్ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. శానిటేషన్ పనులకు సంబంధించి ప్రజలతో మాట్లాడారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని షాపుల యజమానులకు సూచించారు. ఇంటి, నల్లా పన్నులను సకాలంలో చెల్లించాలని ప్రజలను కోరారు. అనంతరం హరిజనవాడలో ఉన్న ప్రైమరీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల్లోని పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు నిత్యం వాడే నీటి ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బంది ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ రైతు మృతి



నవతెలంగాణ-గార్ల

తన భూమిలో పండించిన మిర్చి పంట దిగుబడి రాదేమోనని మనస్తాపంతో పురుగుల మందు సేవించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన విషాద ఘటన మండలంలో బుధవారం జరిగింది. ఎస్సై ఎస్ జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్రి గూడెం పంచాయతీ గ్యామాతండాకు చెందిన రైతు భూక్య శ్రీను(50) తనకు ఉన్న ఎకరం భూమితో పాటు మరొక ఎకరం భూమిని కౌలుకు తీసుకుని మిర్చి పంట పండిస్తున్నాడు.మిర్చి తోటకు పెట్టుబడి నిమిత్తం సుమారుగా లక్షన్నర రూపాయలు పెట్టుబడి పెట్టగా మిర్చి పంటకు తెగుళ్ళు సోకడంతో దిగుబడి రాదేమోనని, అప్పులు ఎలా తీరుతాయోనని మనస్తాపం చెంది మంగళవారం తన వ్యవసాయ భూమిలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లగా కుటుంబ సభ్యులు మానుకోట జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య భూక్య రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముగిసిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. నేటితో ఈ ప్రక్రియ ముగియడంతో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్‌పోల్ నిర్వహించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోదాంను కలెక్టర్ సీల్ చేశారు. ఎఫ్ఎల్‌సి ప్రక్రియ ముగుస్తున్నందున సాంకేతిక నిపుణులను వివరాలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిఆర్ఎస్ రావెల రవి, బిజెపి విజయభాస్కర్, కాంగ్రెస్ సిహెచ్ శ్రీనివాస రెడ్డి, ఎం.శ్రీనివాస్, టిడిపి అజయ్, సీపీఎం జే.ప్రకాష్, బీఎస్పీ జె.కుమార్, సాంకేతిక నిపుణులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని, వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రిలో ప్రజల అవసరాల కోసం కావలసిన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రిలో ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింగమూర్తి, వైద్యాధికారులు రవి రాథోడ్, స్ఫూర్తి స్పందన, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, హెల్త్ సూపర్వైజర్ అంజలి, హెల్త్ అసిస్టెంట్ రాపోలు వేణు కుమార్, ఏఎన్ఎం స్రవంతి లతో పాటు ఆశ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం కుమార్, గాదెపాక భాస్కర్, లావుడియా భాస్కర్ నాయక్, బైకాని ఐలేష్ యాదవ్, బండిపెల్లి మనమ్మ, మహేందర్ రెడ్డి, గుగులోతు కిషన్ నాయక్, కామారపు సునీల్, పెనుగొండ రమేష్, సునార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సేవలాల్ ఉత్సవ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-జనగామ

జనగామ నియోజక వర్గంలో నిర్వహించాల్సిన సేవలాల్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయా గిరిజన సంఘాల నాయకుల సమావేశం భూక్యా చందు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మూడు లక్ష్మణ్‌నాయక్, అధ్యక్షులుగా వాంకుడుత్ అనిత, ప్రధాన కార్యదర్శిగా ధర్మభిక్షం, ఉపాధ్యక్షులుగా భూక్యా చందునాయక్, కోశాధికారిగా బానోత్ రవినాయక్‌లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కొర్ర రాజేందర్, కాలురాం, లకావత్ నరేష్, కిరణ్,రంగయ్య, శంకర్, వాసు నాయక్, హరిలాల్ నాయక్, లచ్చిరమ్ నాయక్, మిత్యానాయక్, బిక్షపతి నాయక్, రఘు, హరిచంద్ నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన ఉత్సవ కమిటీకి అధ్యక్షప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన లక్ష్మణ్‌నాయక్, అనితలు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్సవాలను15 ఫిబ్రవరి నుండి 20 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని తెలిపారు.

బోనాల కోలాటం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, పరల్స్ ఆర్ట్ క్రియేషన్స్ సిద్దిపేట వారి సంయుక్త నిర్వహణలో జరుగుతున్న శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజా కళల పరిరక్షణలో భాగంగా లింగాలగణపురం మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం జీడికల్ వేదికగా ఫిబ్రవరి 18 నుండి మార్చి 5 వరకు నిర్విరామంగా బోనాల కోలాటం శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపిడివో జలేందర్ రెడ్డి, ఎంపిఓ మల్లిఖార్జున్, సూపరింటెండెంట్ సీతారాం నాయుడు, బోనాల కోలాటం చీఫ్ ట్రైనర్ సుంకరి శరత్, అధ్యాపకులు గౌరిగె నీల, బండి రాములమ్మ, శిక్షణ శిబిరం సమన్వయకర్త డాక్టర్ ఒగ్గు రవి, ప్రఖ్యాత చిందు యక్షగాన కళాకారులు గడ్డం శ్రీనివాస్, గడ్డం పరశురాములు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సేవాలాల్ ట్రస్టు చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని పెద్ద తండా కె గ్రామానికి చెందిన నిరుపేద గిరిజనుడు లావుడియా సురేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో బుధవారం సంత్ సేవాలాల్ మహారాజ్ ధర్మ పరిరక్షణ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు బానోతు మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయూతనందించారు. ఈ సందర్భంగా మహేందర్ నాయక్ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ సభ్యులతో కలిసి అందించామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు ట్రస్ట్ అండగా ఉంటూ సహాయం చేస్తుందని, ట్రస్ట్‌కు దాతలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యులు భూక్య శ్రీను నాయక్, గుగులోత్ వీరేష్ నాయక్, లకావత్ వెంకట్ నాయక్, లకావత్ నాగరాజు నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్, కొండాపురం ఎంపీటీసీ లావుడియా లలిత దేవేందర్ నాయక్, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు ధారావత్ యాకూబ్ నాయక్, కునుసోత్ విజయ్ నాయక్ పాల్గొన్నారు.

ఆడపడుచులకు చీరల పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

సమ్మక్క, సారలమ్మ జాతర వేడుకలను పురస్కరించుకొని కొడకండ్ల మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల మహిళలకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సొంత ఖర్చులతో చీరలను సమ్మక్క సారలమ్మ కానుకలుగా బుధవారం మండలంలో మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాలనుసారం మహిళలకు చీరలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సురేష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ మోహన్, నాయకులు సైదులు కనకయ్య, ఉపేందర్, బూత్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ప్రచార కార్యదర్శిగా చింతకింది కృష్ణమూర్తి



నవతెలంగాణ-రఘునాథపల్లి

మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు,పద్మశాలి జిల్లా నాయకుడు చింతకింది కృష్ణమూర్తి నేతను జనగామ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ నేత దాసు సురేష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం దిశగా పనిచేస్తానని జిల్లా వ్యాప్తంగా మండల కమిటీలను ఏర్పాటు చేస్తూ పార్టీని మరింత బలపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తరతరాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారిన కూడా బీసీలను పట్టించుకోవడం లేదని, బిసిల పట్ల వివక్షత చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన నియమానికి సహకరించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ నేత దాసు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రేపటి దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి









- 16న మహబూబాబాద్ జిల్లా బంద్
- రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీల పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా జనరల్ బంద్ పాటించాలని అందుకు వ్యాపార వర్గం, విద్యాసంస్థలు, ప్రజానీకం సహకరించాలని రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం కోరింది. బుధవారం జిల్లా కేంద్రంలో బట్టు అంజయ్య భవనంలో జాయింట్ ఫ్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ యస్కేయం ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఘనపురపు అంజయ్య (కాంగ్రెస్), సాదుల శ్రీనివాస్(సీపీఎం), మండల వెంకన్న (యస్కేయం), పెరుగు కుమార్(సిపిఐ), రాజ్ కుమార్ (బీఆర్ఎస్), చిన్న చంద్రన్న (ప్రజాపంథా), ఐలయ్య (న్యూడెమోక్రసీ), దేవేందర్ (న్యూడెమోక్రసీ)లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్ అవలంబిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు మద్దతుగా రేపటి జిల్లా బంద్‌ను నిర్వహిస్తున్నామని అన్ని వర్గాలు బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్, ఆకుల రాజు, కొత్తపల్లి రవి, గుణగంటి రాజన్న, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, లింగ్యా నాయక్, జగ్గన్న, పాపయ్య అశోక్, బాబు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ...

రేపు జరిగే సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు పిలుపు నిచ్చారు. బుధవారం కురవి మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం సీఐటీయూ అధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఉన్న హమాలీల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని ఆయన తెలిపారు. దేశ వ్యాప్త సమ్మెకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపడం జరిగిందని, అఖిల భారత రైతు సంఘాలు,కార్మిక సంఘాల పిలుపు మేరకు జరగనున్న సమ్మె,గ్రామీణ బంద్‌లో కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ సంఘాల కార్మికులు నాగన్న పాల్గొన్నారు.

బయ్యారం : రేపు జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్మికులను సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న సంతకాల సేకరణలో సమ్మెకు పిలుపు నిచ్చారు. అనంతరం కార్మికులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కొద్దో గొప్ప ఉపాధి దొరుకుతుందంటే అది ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంటులో వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం అని గుర్తు చేశారు. ఈ పథకాన్ని కూడా బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు పన్నుతున్నదని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారు విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసనగా రేపు జరుగు దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు లక్షలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రాము, రవి, పద్మ కుమారి, జనార్ధన్, శ్రీకాంత్, లక్ష్మి, ఉమారాణి, రజిత, విజయ పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్రప్రభుత్వ పాలనకు నిరసనగా రేపు నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామన్నారు.

సమ్మెకు మద్దతు కోరుతూ ర్యాలీ...

గార్ల : కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేపు దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని అఖిలపక్షం నాయకులు జడ సత్యనారాయణ,కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, జి.సక్రులు కోరారు. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సమ్మెకు అఖిలపక్ష పార్టీల సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బుధవారం పట్టణ పురవీధుల్లో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరుగునున్న సమ్మెలో కార్మికులు, రైతులు, కర్షకులు,వ్యవసాయ కూలీలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు వై.క్రిష్ణ రెడ్డి, వంగూరి వెంకటేశ్వర్లు, జంపాల వెంకన్న, అజ్మీర వెంకన్న,యం.లోకేష్, కె.సత్యం,ఎ.వీరాస్వామి, మల్లయ్య పాల్గొన్నారు.



స్టేషన్‌ఘనపూర్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు నిరసిస్తూ రేపు జరిగే భారత్ బంద్ జయప్రదం చేయాలని చిల్పూర్ సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ పిలుపు నిచ్చారు. క్రిష్టాజి గూడెం గ్రామంలో ఆపార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సాదం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలను సమస్యలు పట్టించుకోకుండా తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించారు.అన్ని వర్గాల వారు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని వీరి గురించి పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెడుతున్నదని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని, పార్టీని ఆదరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రాష్ట్రంలో కార్మికులకు ప్రజలకు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు. నియోజకవర్గంలో రేపు జరిగే నిరసనకు అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాదం రామరాజు, సాదం రాజు, పోలు సంపత్, ఊరడి రవి, ఎస్. బిక్షపతి, మల్లయ్య పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యురాలిగా రేణుక చౌదరి ఎంపిక పై హర్షం

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రం నుండి మాజీ మంత్రి, ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ రేణుక చౌదరిని రాజ్యసభ సభ్యురాలుగా ఎంపిక చేసినందుకు మండల కాంగ్రెస్ పక్షాన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలకు, వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్లముడి సురేష్‌తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. రాజ్యసభ సభ్యురాలుగా రేణుకా చౌదరి ఎంపికపై మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో మాజీ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు సనప సోమేష్, భూక్య లక్ష్మి(గణేష్), మాజీ ఎంపీపీ జయశ్రీ, ఎంపీటీసీ తమిశెట్టి కుమారి, మాజీ సర్పంచ్ పోలబోయిన వెంకటేశ్వర్లు, రాసమల్ల నాగేశ్వర్ రావు, పగడాల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి, భూక్య రవి నాయక్, పోతుగంటి సుమన్, పెద్దిని వెంకటేశ్వర్లు, తగిరి సత్తిరెడ్డి, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మండల మహిళ అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, కత్తి రాధకృష్ణ, నందగిరి భద్రయ్య పాల్గొన్నారు.



రోగ నిరోధక శక్తిని పెంచడంలో విటమిన్ల పాత్ర కీలకం

- డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్

నవతెలంగాణ-పెద్దవంగర

రోగ నిరోధక శక్తిని పెంచడంలో విటమిన్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తొర్రూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని చిట్యాల పల్లె దావఖానలో విటమిన్-ఏ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 13 నుండి 20 వరకు వైద్య సిబ్బంది విటమిన్-ఏపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. విటమిన్-ఎ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. ఇది కణాల పెరుగుదల, రోగనిరోధక వ్యవస్థ, సంతానోత్పత్తి, కంటి చూపును మెరుగుపరుస్తుందన్నారు. మనం తినే ఆహారంలో గుడ్లు, వెన్న, చిలగడ దుంపలు, గుమ్మడికాయ, క్యారెట్లు, పాలకూరక్యాబేజి తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పీ అనిల్, ఏఎన్ఎంలు మేరీ, గీతా, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడం...

ప్రజల పోరాట విజయం

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని బచ్చన్నపేట మండల కేంద్రంలో అక్రమార్కుల నుండి ప్రభుత్వ అసైన్డ్ భూమని (ప్రభుత్వ భూమిని)ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ప్రజా పోరాట ఫలితమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కనుకరెడ్డి మాట్లాడారు.బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామశివారు గోపాల్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 174 సర్వే నంబరు ప్రభుత్వ అసైన్డ్ భూమిని గత ప్రభుత్వ అధికార పార్టీకి చెందిన గిరాబోయిన అంజయ్య, పస్తం జగన్నాథం ఆక్రమించుకున్నారన్నారు. ఆక్రమించుకున్న భూమిపై గత రెండు సంవత్సరాలుగా సీపీఎం పార్టీ దశలవారీగా చేస్తున్న న్యాయమైన పోరాటానికి నేడు ఫలితం దక్కిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అండదండలతో ప్రభుత్వ భూమిని వారిద్దరూ ఆక్రమించుకున్నారన్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూమి అని గతంలో బచ్చన్నపేట తహసీల్దార్ అట్టి భూమిలో నాలుగు ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారన్నారు. రెవెన్యూ అధికారులను, తెలంగాణ హైకోర్టును తప్పుదోవ పట్టించి అట్టి భూమిపై దొంగ దారిన స్టేటస్ కోఆర్డర్ తీసుకువచ్చి భూమిని కబ్జా చేసుకునే ప్రయత్నం చేశారన్నారు. దీంతో ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. స్పందించిన సీపీఎం పార్టీ అట్టి సమస్యను వెలికి తీసి పెద్ద ఎత్తున అనేకసార్లు ఆందోళనలు చేపట్టి పేదలతో అందులో గుడిసెలు వేశారన్నారు. ఈ భూమిలో పేదలతో గుడిసెలు వేయించినందుకు గాను సీపీఎం నాయకులతోపాటు 73 మందిపై కేసులు పెట్టించారన్నారు. అలాగే ఇదే భూమిపై న్యాయపోరాటం చేస్తున్న దళితుడైన రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను బచ్చన్నపేట మండల జెడ్పీటీసీ భర్త గిరబోయిన అంజయ్య, పస్తం జగన్నాధంలు సుపారీ గ్యాంగ్‌కు డబ్బులు ఇచ్చి అతికిరాతకంగా హత్య చేయించారని తెలిపారు. ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్న భూమిని పేదలకు పంచాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి,జోగు ప్రకాష్, సుంచు విజేందర్,బెల్లంకొండ వెంకటేష్, నాయకులు కళ్యాణ లింగం, పర్వతం నరసింహులు, కచ్చగళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. సీపీఎం పోరాట ఫలితంగానే అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం పట్ల జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

- సిద్ధార్థ హై స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాష్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశాన్ని కాపాడుతున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేని సిద్ధార్థ హై స్కూల్ కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ అభిప్రాయపడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లను స్మరిస్తూ సిద్ధార్థ హై స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. వీర జవాన్లకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ దేశ ప్రజలు సుఖంగా నిద్రపోతున్నారంటే దానికి కారణం జవాన్లే అని తెలిపారు. కుటుంబాలను వదిలి దేశమే కుటుంబంగా భావించి సైనికులు పనిచేస్తున్నారని, వారు మరణించిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జీవిస్తారని తెలిపారు. పుల్వామా దాడిలో దేశ సైనికులు ప్రాణాలు సైతం గడ్డి పోచలా భావించి పోరాడి వీర మరణం పొందారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్ల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వాలదే : సీతారాం

నవతెలంగాణ-మరిపెడ

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ ఉద్యోగుల ఆరోగ్య బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదేనని, ఆరోగ్యశ్రీలో వర్తింపజేసి 10 లక్షల రూపాయలు కేటాయించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి టీ.సీతారాం అన్నారు. బుధవారం మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశంలో సీతారాం పాల్గొని మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిని మాసంఘం ఆధ్వర్యంలో కలసి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య,మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి జి.వీరయ్య, గౌరవ అధ్యక్షులు వై.రామ్మూర్తి, అధ్యక్షులు గాదే అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు వి.నర్సిరెడ్డి, ఎస్.కె మదర్, కార్యవర్గ సభ్యులు కే.ఇద్దయ్య, ఆర్.కమల, వి.పాపయ్య, టీ.వెంకట్ రెడ్డి, జి.వాల్య నాయక్, జి.మణి పాల్గొన్నారు.



సేవాలాల్ దేవాలయం వద్ద భోగి బండారు



నవతెలంగాణ-మహబూబాబాద్

సేవలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం పట్టణంలోని అనంతారం సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద సూర్య చంద్ర సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ అధ్వర్యంలో జరిగిన భోగ్ బండారో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, డాక్టర్ సీతామహాలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లునావత్ అశోక్, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు భీమా నాయక్, రాందాస్‌నాయక్, రాజు నాయక్, దాము, మంగీలాల్ పాల్గొన్నారు

దాతల సహాయం కోసం ఎదురు చూపు...

- రెండేళ్ల క్రితం ఉద్యోగ నోటిఫికేషన్ రాలేదని కొడుకు ఆత్మహత్య



నవతెలంగాణ-బయ్యారం

ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం మీద నుండి పడి హమాలీ కార్మికుడు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల కోసం దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే మండల కేంద్రానికి చెందిన ముత్యాల భద్రయ్య హమాలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రెండు వారాల క్రితం ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనంపై నుండి పడి తీవ్రంగా గాయపడి హైదరాబాదులో నిమ్స్‌లో చేర్పించగా వైద్యులు పది లక్షల రూపాయల వరకు వైద్య ఖర్చు అవుతుందని చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రెండేళ్ళ క్రితం బాధితుడు భద్రయ్య కుమారుడు ముత్యాల సాగర్ అనే నిరుద్యోగి ఉన్నత చదువులు చదివి, కోచింగ్‌లు తీసుకున్నప్పటికీ ఉద్యోగ నోటిఫికేషన్లు రావడం లేదనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. కుటుంబ పెద్దగా ఉన్న భద్రయ్య అచేతన స్థితిలో ఉండటం కుటుంబ సభ్యులను తీవ్ర మనో వేదనకు గురి చేస్తుంది. భద్రయ్యకు వైద్యం నిమిత్తం దాతలు అందించే సహకారం కొరకు ఎదురు చూస్తున్నామని దాతలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ముత్యాల తరుణ్ **70323 78489** ఫోన్ పే, గూగుల్ పే నెంబర్‌కు ఆర్థిక సహాయం అందించాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు.



సమ్మెపై కార్మిక సంఘ నాయకులతో జీఎం చర్చ



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

రేపు జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెపై బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస రావు జాతీయ కార్మిక సంఘాల నాయకులు మోటపలుకుల రమేశ్ గుర్తింపు సంఘం-ఏఐటీయూసీ, జోగ బుచ్చయ్య ప్రాతినిధ్య సంఘం-ఐఎన్‌టీయూసీలతో తన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో చర్చించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సమ్మెకు సంబంధించిన అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోనివని, సింగరేణి సంస్థకు సమ్మె డిమాండ్లకు సంబంధం లేదని తెలిపారు. డిమాండ్ విపరీతంగా ఉన్న ఈ తరుణంలో సమ్మె సరి కాదని, చర్చలతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, కార్మిక సంఘాలు విజ్ఞతతో ఆలోచించి సమ్మెను విరమించుకోవాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో జీఎం శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నాయకులు రమేశ్ , జోగ బుచ్చయ్యలతో పాటు రవికుమార్ డిజిఎం(సివిల్), అజ్మీర తుకారం డీజీఎం (పర్సనల్), ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ టి. రవి తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి అనుబంధ ఆలయం శ్రీ మహా సర స్వతీ ఆలయంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి అర్చ కులు, వేదపండితులు ప్రత్యేక అలంకారణ, ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం సామూహిక అక్షర శ్రీకార మహోత్సవం నిర్వ హించారు. కార్యక్రమం అనతరం పిల్లలకు పలకలు, బలపాలు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమతనాగరాజు, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, శ్యాంసుందర్ దేవ్దా పాల్గొన్నారు.



కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

కుల నిర్మూలనకు బాటలు వేయాలని, కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ అన్నారు బుధవారం ప్రేమికుల రోజును పురస్కరించుకొని కాటారం మండలంలో కులాంతర, వివాహాలు చేసుకున్న జంటలను పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల రహిత సమాజం ఏర్పడాలంటే సమాజంలో అసమానతలు తొలగిపోవాలంటే కుల వివక్ష అంటరానితనం ఉండకూడదన్నారు. ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలని కోరారు. కులాంతర వివాహాల కోసం పోరాటాలు చేసి జీవో నెంబర్ 12ను సాధించిన ఘనత కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘానిదేనని పేర్కొన్నారు. కులాంతర మతాంతర వివాహాలు చేసుకునే జంటలకు కేవీపీఎస్ అండగా ఉంటుందని, పెళ్లితో పాటు ప్రోత్సాహం కూడా అందేలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులు పాల్గొన్నారు.



'సరస్వతి శిశుమందిర్'లో అక్షరాభ్యాసం


నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బుధవారం వసంత పంచమిని పురస్కరించుకుని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడేండ్ల పూర్తయిన చిన్నారులకు అక్షర స్వీకారం నిర్వహించారు. గణపతి హవనం, సరస్వతీ హోమం నిర్వహించారు. ఈ సంద్భంగా పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఆరవెల్లి జగన్మోహన్, కొక్కు పూర్ణ చందర్, వెన్నపురెడ్డి సరోజన, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీల్లో పాంచ జన్య ప్రతిభ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలో జిల్లా కేంద్రానికి చెందిన పిల్లలమర్రి శారద నారాయణ దంపతుల కుమారుడు పిల్లల మర్రి పాంచ జన్య మూడో స్థానంలో నిలిచి కాంస్య పథకం సాధించాడు. ఈ నెల 7 నుంచి 12వ తేదీ వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన అంత ర్జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో హన్మకొండ జిలా



లోని హసన్‌పర్తి మండలం మాంటిస్సోరి ప్రైమ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పి.పాంచజన్య అంతర్జాతీయ స్థాయిలో కిక్ బాక్సింగ్‌లో పాల్గొని విజయం సాధించాడు కాగా విద్యార్థి విజయం పట్ల జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు.



ఏబీవైఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కుదురుపల్లి గ్రామ అఖిల భారత యాదవ సంఘం నూతన కమిటీని బుధవారం యాదవ సంఘం అడ్ హక్ కమిటీ నాయకులు కాటవేన రాజయ్య, కాట్రేవుల లచ్చయ్య యాదవ్, పిడుగు బాపుయాదవ్, మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షునిగా మారిపోయిన రాజయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా సంఘ బాపు, ప్రధాన కార్యదర్శిగా లెంకల వంశీ, సహాయ కార్యదర్శిగా మారెవన్న చిన్నఓదెలు, కోశాధికారిగా మారెవన్న రాజశేఖర్, యూత్ అధ్యక్షులుగా పరిషమేనా రాజ్‌కుమారులు ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐకమత్యం కోసం పని చేస్తూ యాదవుల అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించి సభ్యుల ఆలోచన మేరకు నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. తమ ఎన్నికల సహకరించిన యాదవ సంఘం నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం నాయకులు మెండే మల్లయ్య, సిద్ది శంకరయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

దేశ సమ్మెకు రిటైర్డ్ ఉద్యోగుల మద్దతు

నవతెలంగాణ-కోల్ బెల్ట్

జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక, కర్షక సమస్యలపై రేపు తలపెట్టిన దేశవ్యాప్త జాతీయ గ్రామీణ సమ్మెకు తాము పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు భూపాలపల్లి ఏరియా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గుండేటి సమ్మయ్య ప్రధాన కార్యదర్శి గీట్ల రాజిరెడ్డి, కార్యదర్శి కొండపాక సాంబయ్య, ఉపాధ్యక్షులు మాడుగుల సమ్మిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొగ్గు గనుల విశ్రాంత ఉద్యోగులకు పించన్ పెంపు, సీఎం పీఎఫ్ కుంభకోణంపై విచారణ, సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డుతో ఉచిత వైద్య సేవలు తదితర డిమాండ్లను సమ్మె నోటీసులో చేర్చడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు.

బీజేపీ వల్లే ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం

16న జరిగే జాతీయ సమ్మెను విజయవంతం చేయాలి

అఖిలపక్ష నాయకుల పిలుపు



నవతెలంగాణ-భూపాలపల్లి

దేశంలో నరేంద్ర మోడీ పాలనలో కార్మిక హక్కులను కాలరాశి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని అఖిలపక్ష పార్టీ నాయకులు ఆరోపించారు.ఈ నెల 16న నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే జాతీయ సమ్మెను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అఖిలపక్ష పార్టీ నాయకులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలు విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను గుత్తపెట్టబడుదారులకు ధారదత్తం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీల బడా పెట్టుబడు దారులకు అప్పగిస్తున్నాడని మండిపడ్డారు. ప్రధాని మోడీ అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం అన్ని పార్టీల ప్రజా సంఘాల నాయకులు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, సీపీఐ నాయకులు క్యాతారాజు సతీష్, సీపీఐ(ఎం) నాయకులు వెలిశెట్టి రాజయ్య కౌన్సిలర్లు ముంజాల రవీందర్, సిరుప అనిల్, పిల్లలమర్రి శారద నారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు జంపయ్య, పిప్పాల రాజేందర్, సాంబమూర్తి, శ్రీకాంత్, అస్లాం, ఏ రమేష్, శేఖర్, రజాక్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నత్తే లక్ష్యంగా పని చేయాలి

విధి నిర్వహణలో ఒత్తిడి గురికాకుండా ఉండాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ భూపాలపల్లి

ఉద్యోగ విధినిర్వహణలో ఎల్లప్పుడూ సమాజంలోని వెనుకబడిన ప్రజల అభ్యున్నతి కోసం కషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేసి బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీఓలకు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకే మనం ప్రభుత్వ విధులలో చేరుతున్నామని, మనం ఎక్కడ పని చేస్తున్నా ఎల్లప్పుడూ సమాజంలో చిట్టచివరన ఉన్న పేదల జీవితంలో మంచి మార్పు తీసుకువచ్చేలా విధులు నిర్వహించాలని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.మన విధినిర్వహణ సమయంలో ఎంతటి లక్ష్యం ఉన్నప్పటికీ ఎప్పుడు ఒత్తిడికి గురికాకుండా ఉండాలని, మనం ఒత్తిడికి గురి కావడం వల్ల దాని ప్రభావం కిందిస్థాయి సిబ్బందిపై పడి ఆశించిన మేరలో ఫలితాలు సాధించడం కుదరదని కలెక్టర్ పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలో విధి నిర్వహణ సమయంలో అనేక ఇబ్బందులు లక్ష్యాలు ఎదురైనప్పటికీ వాటిని విజయవంతంగా అధిగమించామని అన్నారు. చరిత్రలో ఎన్నడూలేని లేనివిధంగా భారీ వరదలు వచ్చినప్పటికీ, వాటిని తట్టుకుంటూ వీలైనంత వరకు ప్రజలను రక్షించామని అన్నారు. బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పురుషోత్తం, అదనపు డీఆర్‌డీఓ సురేష్, డీఎల్‌పీఓ సుధీర్‌కుమార్, తహసీల్దార్లు మంజుల, సుమన్, ఎంపీడీఓలు అనిల్, అరుంధతి, శంకర్, ఆంజనేయులు, నరసింహమూర్తి ,కష్ణవేణి, సురేందర్, జిల్లాలో తమ అనుభవాలను తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న జిల్లా అధికారులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, సీపీఓ శామ్యూల్, డీపీఆర్వో శ్రీధర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, ఫిషరీస్, అధికారి అవినాష్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డపై కేసీఆర్ వాఖ్యలు సరికాదు

మహాదేవ్‌పూర్ సమితి మాజీ అధ్యక్షుడు గోమాస ప్రేమానందం



నవతెలంగాణ-మహాదేవపూర్

కేసీఆర్ కుటుంబానికి మేడిపండులా ఉపయోగపడిన మేడిగడ్డను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బొందలగడ్డ అని చేసిన వ్యాఖ్యలు ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని మహాదేవపూర్ సమితి మాజీ అధ్యక్షుడు గోమాస ప్రేమానందం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమితి అధ్యక్షునిగా ఉపాధ్యక్షుడు శ్రీపాదరావుతో కలిసి ఈ ప్రాంతాన్ని అభివద్ధి చేశామని, అనంతరం శ్రీపాదరావు ఎమ్మెల్యే అయ్యాక ఈ ప్రాంతం మరింత అభివద్ధి చెందిందని అన్నారు. ప్రస్తుతం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ ప్రాంతాన్ని అభివద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తతున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇక్కడి అమాయక ప్రజల భూములు తీసుకుని నష్టపరిహారం చెల్లించకుండా మేడిగడ్డ బ్యారేజీని నాణ్యతాలోపంతో నిర్మించి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని తీవ్రంగా విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో పరిశీలనకు సీఎం రేవంత్‌రెడ్డి వచ్చిన సందర్భంగా కేసీఆర్ నల్గొండ సభలో మాట్లాడుతూ మేడిగడ్డను బొందలగడ్డ అని వర్ణించడంపై మండిపడ్డారు. ఈ ప్రాంతంపై కేసీఆర్ కుటుంబం సంపాదించుకున్న సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికైనా బయటపెడుతుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అక్రమ్, నాగరాజు, చిన్న లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



వైన్‌షాపుపై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి

కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ వైన్‌షాప్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని తెలంగాణ వైన్‌షాపు కాటారం నుంచి మంథని ప్రధాన రహదారిని అనుకొని ఉందన్నారు. అయితే తాడిచెర్ల ఓసి, ఇతరత్రా లారీల రవాణా ఎక్కువగా ఉండటం, డ్రైవర్లు రోడ్లపై వాహనాలు నిలిపి మద్యం తాగుతుండటంతో ఆ రహదారిపై వెళ్లే మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతం కాబట్టి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. వెంటనే ఎక్సైజ్ శాఖ స్పందించి రోడ్డు నుంచి 200మీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డీవైఎఫ్ఐ, సామాజిక సంఘాలతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసును మహేందర్, నాయకులు రజనీకాంత్ పాల్గొన్నారు.



మంత్రి దుదిళ్ల కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రం జరిగిన శాసనసభ ఎన్నికల ముందు మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఐదోవసారి అత్యధిక మెజార్టీతో గెలుపొంది, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే తాను కోయకుంట్ల నాగులమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తానని మండలంలోని వల్లెంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాణి మొక్కుకున్నట్లు తెలిపారు.అయితే ఎన్నికల్లో శ్రీధర్‌బాబు ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో బుధవారం నాగులమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్టుగా నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, జెడ్పీటీసీ అయిత కోమల, కొయ్యూర్ మాజీ ఉప సర్పంచ్ ఏడబ్ల్యుయు సొసైటీ కాటారం సబ్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు కొండూరి మమత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సహ చట్టం సెమినార్‌కు కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివద్ధి సంస్థలో రెండ్రోజుల పాటు నిర్వహించే సమాచార హక్కు చట్టం రాష్ట్ర స్థాయి సెమినార్ వర్క్‌షాపుకు తాడిచెర్లకు చెందిన సహ చట్టం కార్యకర్త చింతల కుమార్ యాదవ్‌కు ఆహ్వానం అందింది.



ఈ మేరకు ఈ నెల 21, 22వ తేదీల్లో నిర్వహించే 'PROACTIVE DISCLOUSER OF INFORMATION UN DER RTI ACT' అనే వర్క్స్ షాపులో రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖల అధికారులతో పాటు ఆర్టిఐ, ఆక్టీవిస్ట్ లకు నిర్వహించే సెమి నార్‌లో పాల్గొనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ నుంచి కుమార్‌యాదవ్‌కు ఆహ్వానం పంపడం పట్ల సమాచార హక్కు చట్టం కార్యకర్తలు,అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

జీపీలో ఎంపీవో తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కుదురుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఎంపీవో ప్రసాద్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి జీపీరి కార్డులను సక్రమంగా నిర్వహించాలని కార్యదర్శికి సూచించారు. అనంతరం నర్సరీని పరిశీ లించారు. ఆయన వెంట కార్య దర్శి ఇం ద్ర, జీపీ సిబ్బ ంది రాజబాబు ఉన్నారు.





సుంకు రమేష్‌కు వైద్యరత్న నేషనల్ అవార్డు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు సుంకు రమేష్ వైద్య రత్న నేషనల్ అవార్డును అందుకున్నట్లుగా బహుజన సాహిత్య అకాడమీ ఎంపిక కమిటీ రాష్ట్ర సభ్యుడు వంగ కుమారస్వామి తెలిపారు. సెలక్ట్ పత్రాన్ని ఇటీవల హైదరాబాద్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ రమేష్ 30ఏండ్లుగాకాటారం మండల పరిధిలోని గ్రామాలకు వైద్య సేవలో అందిస్తూ ప్రజలు సేవ చేశారని అన్నారు.అనంతరం సుంకు రమేష్ మాట్లాడుతూ వైద్య రత్న నేషనల్ అవార్డు వచ్చేందుకు కషి చేసిన జిల్లా అధ్యక్షులు తాటికంటే ఐలన్న, రాష్ట్ర సెలెక్ట్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామిలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడి అరెస్టు

రేగొండ : మానసిక వికలాంగురాలని రేప్ చేసిన కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపిన సంఘటన మండలంలోని రేపాక గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. చిట్యాల సిఐ వేణు చందర్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన పోరాండ్ల రాము అదే గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలుకి మాయ మాటలు చెప్పి తన ఇంటికి పిలుచుకొని ఆమెపై అత్యాచారం చేశాడు. అత్యాచారం చేస్తుండగా మానసిక వికలాంగురాలు గట్టిగా కేకలు వేయగా తన తల్లిదండ్రులు వెళ్లే సరికి నిందితుడి పరారయ్యాడు. మానసిక వికలాంగురాలి తల్లి రేగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు రామును పట్టుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దీంతో అతడిని కోర్టులో హాజరుపర్చినట్టు పై తెలిపారు.

గహ జ్యోతి సర్వే

మహదేవపూర్ : మహదేవ్పుర్ మండలంలోనికుదురుపల్లి గ్రామంలోబుధవారం రాష్ట్ర ప్రభుత్వంప్రజకిచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగావిద్యుత్ అధికారులుసర్వే నిర్వహించారు గ్రామంలో68 మీటర్లుసర్వే పూర్తి చేసామని99 శాతంగహజ్యోతి ప్రతికానికిఎంపిక అవుతారని విద్యుత్ అధికారులు తెలిపారుఈ కార్యక్రమంలో జూనియర్ లైన్మెన్ సతీష్విద్యుత్ సిబ్బందిమొండయ్య ఉన్నారు.

గణపురం ఎంపీడీవోగా భాస్కర్

గణపురం : గణపురం ఎంపీడీవోగా భాస్కర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన అరుంధతి వరంగల్‌కు బదిలీపై వెళ్లగా వరంగల్‌లో పని చేస్తున్న భాస్కర్ ఇక్కడకు వచ్చారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను సీనియర్ అసిస్టెంట్ శ్యామ్ పంచాయతీ కార్యదర్శులు విజేందర్, శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ సుభాష్ సిబ్బంది శాలువాలతో సన్మానించారు.



ఏడబ్ల్యూ సొసైటీ మండల మహిళ అధ్యక్షురాలిగా ఏనుగు నాగరాణి

నవతెలంగాణ-మల్హర్‌రావు

అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువశక్తి అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, ఉపాధ్యక్షుడుగా బండి సుధాకర్ సూచన మేరకు ఏడబ్ల్యుయూ మండల అధ్యక్షురాలిగా మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఏనుగు నాగరాణిని నియమించినట్లు ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం నియామకపత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కుమార్‌యాదవ్, బండి సుధాకర్‌లకు నాగరాణి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం జోనల్ నాయకుడు గంట రాజబాబు,జిల్లా అధ్యక్షు రాలు కొండ రాజమ్మకాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, ఎస్.యు కాటారం సబ్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుల మహేందర్ పాల్గొన్నారు.





5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ములుగు

21 నుంచి 24 వరకు

మేడారం మహాజాతర

గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి

ఎంపీపీ అంతటి విజయ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని పాలిథిన్ కవర్లను వాడొద్దని స్థానిక ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారి దామోదర స్వామి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి బొడ్రాయి వరకు ర్యాలీ నిర్వహించారు.ప్లాస్టిక్ నిర్మూలించాలని, క్లాత్ సంచులను వాడుకోవాలని అవగాహన కల్పించారు. పలు కిరాణం, దుకాణాలకు వెళ్లి క్లాత్ సంచులను అందజేస్తూ ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడారు. ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు కలుషితం అవుతుందన్నారు. భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మనం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. దీనివల్ల అనేక క్యాన్సర్లు, రోగాలు వస్తున్నాయన్నారు. ప్లాస్టిక్‌తో



మనుషుల ప్రాణాలకు ముప్పుపొంచి ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దామోదరస్వామి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సిబ్బంది రవీందర్, వెంకన్న, దయాకర్, లక్ష్మినారాయణ, ప్రయణ్, మినాజ్, అనిల్, గ్రామస్తుడు పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు.



శాసన మండలి చైర్మన్‌కు మేడారం ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర ఈనెల 21 నుండి 24 వరకు జరుగుతుంది. అయితే జాతరకు రావాలంటూ ఇప్పటికే రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క పలువురికి స్వయంగా ఆహ్వానాలు అందజేశారు. ఇందులో భాగంగానే బుధవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని ఆయన స్వగృహానికి వెళ్లి మంత్రి స్వయంగా ఆహ్వానించారు. ఆహ్వానంతో పాటు మెమెంటోని సైతం మంత్రి అందజేశారు.



పుల్వామా అమరులకు నివాళులు

నవతెలంగాణ-మంగపేట

జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిపై 2019 ఫిబ్రవరి 14న భారత సైనికులపై జరిగిన ఉగ్ర దాడిలో మరణించిన వీర జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బుధవారం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ కంటి మీద రెప్ప వేయకుండా దేశాన్ని తమ కంటి పాపల కాపాడుతున్న వీర సైనికులపై ఉగ్ర దాడులు అమానుషం అన్నారు. దేశ రక్షణలో సైనికుల పాత్రను యువత గుర్తించి దేశాభివద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు తపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పుల్లంశెట్టి అజయ్, ప్రధాన కార్యదర్శి మునిగాక రాకేష్,కార్యదర్శి ఆత్మకూరి సతీష్, కార్యవర్గ సభ్యులు బల్లా రోహిత్,ఎండి ఇంతియాజ్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



తాత్కాలిక బస్టాండ్ కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-మంగపేట

మేడారం జాతర సందర్భంగా మండల ప్రజల ప్రయాణ సౌకర్యార్థం మండల కేంద్రంలో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటుకు స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు టీఎస్ఆర్టీసీ మణుగూరు డిపో అధికారులు బుధవారం స్థల పరిశీలన చేశారు. అనంతరం తహశీల్దార్ బైరీ వీరస్వామి మాట్లాడుతూ ఈ నెల 18 నుండి జాతర పూర్తయ్యే వరకు రైతు వేదిక వద్ద బస్టాండ్ ను ఏర్పాటు చేసి మేడారం కు బస్సులు నడపనున్నట్లు వెల్లడించారు. మేడారం వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా బస్టాండ్ వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శి సురేష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చేరాలు, డీటీ మల్లేశ్వరరావు, మణుగూరు ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.



ఆదివాసీ సంఘాన్ని విస్మరిస్తే గుణపాఠం తప్పదు

నవతెలంగాణ-తాడ్వాయి

నిత్యం ఆదివాసీ సమస్యల కోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాన్ని మేడారం జాతర సమయంలో విస్మరించడం అవివేకమని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంధి రాజేష్ అన్నారు. బుధవారం మేడారంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసీ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ, పొడుభూముల సమస్యల కోసం సంవత్సరాల తరబడి అనేక రకాల పోరాటాలు చేసిన ఘనత తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘానిది అన్నారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం క్రమశిక్షణ గల సంగమని ఆయన గుర్తు చేశారు. అభ్యుదయ భావాలు కలిగి, ప్రజాస్వామ్య విలువల్ని, పద్ధతులని పాటించే ఒకే ఒక సంఘం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అని అన్నారు. మిగతా సంఘాలన్నీ మేడారం జాతర రాగానే వస్తాయని, ఆదివాసీలకు సమస్యలు వస్తే ఒక్క ఆదివాసి సంఘం తుడుం దెబ్బ సంఘాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నిరంతరం ఆదివాసుల మధ్య మెలుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం పోరాడే ఏకైక సంగం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంగం అని అన్నారు. సమాచార హక్కు చట్టం పేరుతో అధికారులని బ్లాక్ మెయిల్ చేసే అలవాటు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘానికి, సంఘం నాయకులకి లేదని కూడా ఆయన అన్నారు. ఇంత మంచి పేరున్న, గుర్తింపు ఉన్న ఆదివాసి గిరిజన సంఘాన్ని ఆదివాసీ సంఘాల సమావేశాలకు పిలవకపోవడం ఒంటెద్దు పోకడకు నిదర్శనం అని అన్నారు. జాతర సమావేశంలో వలంటీర్లను నియమించచడానికి కూడా అనుమతి నిరాకరించడాన్నీ కూడా తప్పుబడుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఆదివాసీ ఇలవేల్పు సమ్మక్క సారక్క జాతరలో ఆదివాసులు వాలంటీర్లుగా చేద్దామని ముందుకు వచ్చిన వారిని వద్దనడం అహంకారానికి నిదర్శనం అని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు కొటెం కష్టారావు, జిల్లా సహాయ కార్యదర్శి అళ్ళం అశోక్ పాల్గొన్నారు.





మేడారంలో మండ మెలిగే పండుగ

ప్రారంభమైన జాతర ప్రత్యేక పూజలు

పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలో మండ మెలిగే పండుగ సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా జరిగింది. మహా జాతరకు వారం ముందు ఆలయ పూజారులు, ఈ పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తెలంగాణ కుంభమేళగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రత్యేక పూజలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతో మండమేలుగే పండుగతో పూజారులు ఈ జాతరను ప్రారంభించారు. ఈ పండుగతో జాతర ప్రారంభమైనట్లుగా ఆదివాసీలు భావిస్తారు. వేకువజామునే పూజారులు ఆలయాలను శుద్ధి చేసి ముగ్గులు వేశారు. డోలు వాయిద్యాల నడుమ మేడారం పరిసరాల్లో పూజారులు,



గ్రామస్థులు పసుపు కుంకాలతో పూజలు చేశారు. బూరుగు కొమ్మలతో దిష్టి తోరణాలు కట్టారు. ఈ నేపథ్యంలో మేడారం వనం, భక్తులతో కిక్కిరిసిపోయింది. మండమెలిగే పండుగ పేరుతో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇవాళ రాత్రి గద్దెల వద్ద పూజలు చేసి వనదేవతలకు నైవేద్యాలు సమర్పిస్తారు. రేపు ఉదయం వరకు పూజలు జరుగుతాయి. వచ్చే బుధవారం మేడారం మహా జాతర లాంఛనంగా ప్రారంభం కానుంది. మొదటి రోజు సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులను గద్దెల వద్దకు తీసుకొస్తారు. ఇక రెండో రోజు చిలకలగుట్ట దిగి సమ్మక్క గద్దెల వద్దకు చేరుకుంటుంది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన మునీందర్, కొక్కెర కష్ణయ్య, మేడారం అభ్యుదయ సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన బోజారావు, సిద్దబోయిన స్వామి వసంత రావు, సిద్దబోయిన దశరథం, మల్లెల ముత్తయ్య, బొక్కెన్న, మహేష్, సిద్ధబోయిన సురేందర్, సిద్దబోయిన వంశీ, ఎల్ఐసి హన్మకొండ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ చేల సత్యం, కొమురం రామారావు,రాణ రమేష్, కొక్కెర పూర్ణచందర్, రమేష్, సిద్ధబోయిన అరుణ్, సిద్ధబోయిన అనిల్, యుద్ధబోయిన నితిన్, జనార్ధన్ వెంకటేశ్వర్లు పీరిల వెంకన్న, వట్టం సమ్మయ్య, ఎండోమెంట్ అధికారి వీరన్న, పూజార్లు, యూత్ నాయకులు, మహిళలు, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా గట్టమ్మకు ఎదురుపిల్ల పండుగ

లక్ష్మీదేవరలతో తరలివెళ్లిన పూజారులు

నవతెలంగాణ-ములుగు





మేడారం మహాజాతరకు ముందు జరిగే మండమెలిగే పండుగ రోజున గట్టమ్మకు ఆదివాసీ నాయకపోడ్‌లు నిర్వహించే ఎదురు పిల్ల పండుగ బుధవారం వైభవంగా జరిగింది. ఆదివాసీ సాంప్రదాయాల నడుమ డోలు వాయి ద్యాలతో కులదైవాలైన లక్ష్మీ దేవరలను ప్రత్యేక నత్యాలు చేస్తూ డోలు వాయిద్యాలతో వేడుకలు నిర్వహిస్తూ ములుగు నుంచి గట్టమ్మ తల్లి ఆలయం వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. మొదటి మొక్కుల తల్లి గట్టమ్మకు నాయక పోడ్ పూజా రులు బోనా లతో నైవేద్యం సమ ర్పించారు. ఈ తతంగం ఆసాంతం అబ్బుర పరిచింది. జిల్లాల్లోని రొయ్యూరు, సింగారం, బూర్గుపేట, చల్వాయి, పత్తిపల్లి, వెంకటా పూర్, సీతారాంపురం, ఏటూరు నాగారం, కమలాపూర్, వీరాపూర్, ముప్పనపల్లి, కడేకల్ తదితర గ్రామాల నుంచి నాయకపోడ్‌లు లక్ష్మీదేవరలతో తరలివచ్చారు. ములుగులోని డీఎల్ఆర్ ఫంక్షన్‌హాల్ నుంచి భారీ ర్యాలీగా గట్టమ్మతల్లి చెంతకు బయలుదేరారు. 14 లక్ష్మీదేవరలను ప్రత్యేకంగా అలంకరించి నత్యాలు చేస్తూ వెళ్లిన నాయక పోడ్లు సంప్రదాయం పద్ధతుల్లో అమ్మ వారిని కొలిచారు.

గట్టమ్మకు యాట మొక్కులు..

నాయక పోడ్ మహి ళలు ములుగు నుంచి గట్టమ్మ వరకు 3 కిలోమీటర్ల మేర కాలి నడకన 70బోనాలతో తరలి వెళ్లి తల్లికి నైవేద్యాన్ని సమ ర్పించారు. ప్రధాన పూజారి కొత్త సదయ్య ఆధ్వర్యంలో పూజా సామగ్రిని వెదురు బుట్టలో తీసుకువెళ్లి అమ్మ వారికి పసుపు, కుంకుమ, చీరె, సారె, గాజులు పెట్టి, ఒడిబియ్యం పోశారు. ఎదురుపిల్ల పండుగ సందర్భంగా యాట పోతుల మొక్కులు చెల్లించారు. అంతకు ముందే గట్టమ్మ పక్కనే ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెలవద్ద సమీప అడవుల నుంచి తీసుకువచ్చిన కంకవనాన్ని ప్రతిష్ఠించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసీ సేవాసంఘం నాయకపోడ్ సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యులు సుమారు 1500లమంది తరలి వచ్చారు. అనంతరం ఆదివాసీల సమ్మేళనం కార్యక్రమాన్ని గట్టమ్మ సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి, అరిగెల సమ్మయ్య, ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన దయానంద స్వామి, రాష్ట ఉపాధ్యక్షుడు, జైలర్ కూన ఆనంద్, రాష్ట్ర నాయకుడు పసుల బుచ్చయ్య, నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, గంటమూరి భాగ్యలక్ష్మి, గొట్టెం భూమయ్య, భాస్కర్, దబ్బ శీను, మాజీ సర్పంచ్ లు బత్తుల లక్ష్మీ, చేర సారంగం, యాదగిరి, నర్సింహం, రాజేందర్, శివరాం పాల్గొన్నారు.

నేడే మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

హాజరుకానున్న మంత్రులు సీతక్క, కొండా సురేఖ

నవతెలంగాణ- తాడ్వాయి

ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం మహా జాతర మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం నేడు నిర్వహించినట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, కాబోయే మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ లు అన్నారు. ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులు, ఆదివాసీ సంఘాలు హాజరై ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారి చందా రఘుపతి, డైరెక్టర్లు ముంజాల బిక్షపతి, పూజారి కాక వెంకటేశ్వర్లు, కాబోయే చైర్మన్, 14 మంది ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.

రేపటి పరీక్షలకు హాజరు కావాలి

ప్రిన్సిపాల్ వెంకటయ్య

నవతెలంగాణ-మంగపేట

ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఈ నెల 16,17,19 తేదీలలో జరగనున్న పరీక్షలకు విద్యార్థులు విధిగా హాజరుకావాలని ఎక్కటి సరోజని శేశారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ నెల16న ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు, గత సంవత్సరం నైతికత- మానవీయ విలువలు పరీక్షకు హాజరు కాని విద్యార్థులకు ఈ నెల 17న ఆ పరీక్షలు నిర్వహించబడుతాయని తెలిపారు.

19 వ తేదీన ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పర్యావరణ విద్య పరీక్షలు జరుగుతాయని వెంకటయ్య పేర్కొన్నారు. ఈ పరీక్షలకు హాజరు కాని వారు ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో పాసైనా ఫెయిల్ అయినట్లుగా భావించబడి లాంగ్ మెమోలు జారీ చేయబడవని వెల్లడించారు. ఈ విషయాన్నీ గుర్తెరిగి ప్రతి ఒక విద్యార్థి ఈ పరీక్షలకు తప్పని సరిగా హాజరు కావాలని వెంకటయ్య తెలిపారు.

మేడారంలో పోటెత్తిన సందర్శకులు







నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలో బుధవారం భక్తులు పోటెత్తారు. మేడా రంలోని పరిసరాలు మహా జాతరగా తలపించాయి. సమ్మక్క-సారలమ్మ లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులతో మేడారం పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి. సందర్శకులు భారీగా వాహనాలు,బస్సుల్లో మేడారానికి తరలిరావడంతో నిండు జాతరను తలపించింది. మేడారం చేరుకున్న భక్తులు జంపన్న వాగువద్ద తలనీలాలు సమర్పించుకొని, జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వనదేవతలను ప్రసన్నం చేసుకుంటున్నారు. మేడారానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గడ్, మహారాష్ట్ర, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. భక్తుల దర్శనంతో మేడారం గద్దెల ప్రాంగణం, ఐలాండ్ తదితర ప్రాంతాలు సమ్మక్క సారలమ్మ నామస్మరణతో మారు మోగిపోతుంది. సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధమైన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు రానా రమేష్ యూత్ అధ్యక్షుడు సిద్ధబోయిన భోజారావు లు, ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీర సారా సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు.

ఘనంగా వనం పోతురాజు వేడుకలు

మండమెలిగే పండుగ నాడు మేడారం పరిసర గ్రామాలైన పడిగాపురం, ఎల్బాక గ్రామాల్లో వనదేవత సమ్మక్క సోదరుడైన "వనం పోతురాజు" పండుగ ఘనంగా నిర్వహించారు. మహా జాతరలో గురువారం నాడు సమ్మక్క చిలకలగుట్ట నుండి రాకముందు, వనం గుట్ట నుండి "వనం పోతురాజు" ముందు గద్దల పైకి ప్రతిష్ఠించిన అనంతరం, తర్వాత సమ్మక్క వనదేవత చిలకలగుట్ట నుంచి గద్దెల పైకి చేరుకుంటుంది. మండ మెలిగే రోజున ఉదయం వనం పోతురాజు పూజారులు ఉదయమే తలంటు స్నానాలు ఆచరించి, ఎలుబాకలోనే గంధమాల శ్రీను కుటుంబం నుండి ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం, నత్యాలతో "ఘటం కుండను" పూజారులు తీసుకొచ్చి గద్దెల వద్దకు తరలించారు. కార్యక్రమంలో వనం పోతురాజు పూజారులు ఖాయం ఎల్లయ్య, కాక లింగయ్య, చాప బాబు దొర, తోలెం కష్ణ, చాప నాగయ్య తోలెం సారయ్య, మాజీ సర్పంచ్ తోలెం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన మాల మహానాడు నాయకులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌ను బుధవారం మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వారిలో మాలమహానాడు అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్, నాయకులు పోతరాజు చిన్న ప్రభాకర్, పోతరాజు రమేష్, పోతరాజు మల్లేషం, పోతరాజు వీరస్వామి తదితరులున్నారు.





దేవాదుల ప్రాజెక్టు కాలువల ద్వారా సాగు నీరందించాలి

ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్

నవతెలంగాణ-సంగెం

మండలంలోని తీగరాజుపల్లి గ్రామ శివారులో దేవాదుల ప్రాజెక్టు ద్వారా పిల్ల కాలువలకు నీరందించి చెరువులు నింపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండీ ఇస్మాయిల్ కోరారు. బుధవారం మండలంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కాలువలు కట్టిన మొదలు నుంచి ఇప్పటివరకు చుక్క నీరు వచ్చిన దాఖలు లేవని అన్నారు. రైతులు మాత్రం విలువైన భూములను ఈ ప్రాజెక్టు కింద పిల్ల కాలువలకు ఇవ్వడం జరిగిందన్నారు. పంటలు మంచిగా పండుతాయని, నీళ్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదనుకుని విలువైన భూములను పిల్ల కాలువకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులు మాత్రం ఈ కాలువలలో చెట్లు పిచ్చి మొక్కలు పెరిగినప్పటికీ వాటిని తొలగించట్లేదని అన్నారు. వెంటనే తొలగించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా మండలంలోని గవిచర్ల, రామచంద్రాపురం, లోహిత, ఆశాలపల్లి, కాట్రపల్లి, వెంకటాపురం, గుంటూరుపల్లి, షాపురం, తీగరాజుపల్లి గ్రామాలకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతు సంఘాలను కలుపుకొని ఉద్యమం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎం మల్లేష్, జి భాస్కర్, ఏం రాజు, డి ఐలయ్య, ఏ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కేయూలో 'మహా భోగ్ భండార్'

నవతెలంగాణ- నయీమ్‌నగర్

సంత్ సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం లో 'మహా భోగ్ భండార్' కార్యక్రమంను నేడు నిర్వహిస్తునట్టు విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ కర్రే సదాశివ తెలిపారు. ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ హాజరవుతారని, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ప్రత్యేక అతిధులు గా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్ లాల్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల వైస్-ప్రిన్సిపాల్ ఆచార్య జి.హనుమంతు, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, ఇంగ్లీష్ విభాగ సహాయ ఆచార్యులు పి.నిర్మల, విభాగ అధిపతి డాక్టర్ బి.దీపా జ్యోతి హాజరవుతారని అన్నారు. అలాగే కంప్యూటర్ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ డి.రమేష్, భౌతిక శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ మంజుల, దివ్యంగుల సెల్ సంచాలకులు డాక్టర్ ఎ.రాజు, లైబ్రరీ అసిస్టంట్ టి.జవహర్, బోధనేతర ఉద్యోగ సంఘ అధ్యక్షులు ఎల్. యాదగిరి, సూపరింటెండెంట్ బి.వీరయ్య విచేస్తారని, విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.



ఆలయ నిర్మాణానికి జోరుగా విరాళాలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు బుధవారం వరంగల్ వాస్తవ్యులు తేనె శరణ్య-రాకేష్ తమ వంతు సహాయంగా విరాళం అందజేశారు. రూ.11,111, అలాగే విజయవాడ వాస్తవ్యులు లక్ష్మీ ప్రసాద్ రూ.10.116, మామిడాల ఝాన్సీ - ఫణీ కుమార్ రూ.5116 మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

'ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం'



నవతెలంగాణ -నయింనగర్

నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందామని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. బుధవారం కేయూలో సంతకాల సేకరణ చేపట్టారు. కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శంకర నారాయణ హాజరై మాట్లాడారు. విద్యా కాషాయీకరణ, విద్యా ప్రైవేటీకరణ కోసమే నూతన విద్యా విధానాన్ని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించారు.రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించాలని కోరారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని అన్నారు. దేశంలో జాతీయ విద్యా విధానం వల్ల దాదాపు 90శాతం విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని అన్నారు.విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్ మాట్లాడుతూ... నూతన జాతీయ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం %చీజు% కి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని రెహమాన్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని, కబ్జాకు గురైన భూములను కాపాడుకోవడానికి పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ, నాయకులు రాజు, కుషాల్ తదితరులు పాల్గొన్నారు

బెస్ట్ అవలబుల్ స్కూల్స్‌లో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

2024-25 సంవత్సరమునకు గాను బెస్ట్ అవైల బల్ స్కూల్స్ స్కీం క్రింద చేరేందుకు, జిల్లాలో అర్హత గల ప్రైవేట్ ఉన్నత పాఠశాలల నుండి ప్రభుత్వ నిబంధనలను అనుసరించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ అధికారి పీ భాగ్యలక్ష్మి ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ కు సంబం ధించిన సమాచారం వివరించారు. ఒకటవ తరగతి నాన్ రెసిడెన్షియల్ ఐదవ తరగతి రెసిడెన్షియల్ కొరకు, ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు ఈ నెల 28 లోగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొ వాలని అన్నారు. విడిగా వసతి గృహం, మౌలిక వసతులు కలిగి ఉండాలని, పాఠశాలలు గడిచిన ఐదేళ్లలో పదో తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత, 50 శాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీ ర్ణత కలిగి ఉండాలని అన్నారు. ఒకటవ తరగతి నాన్ రెసిడెన్షియల్ కు సంవత్సరా నికి ఒక విద్యార్థికి ట్యూషన్ ఫీజ్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్, టై, బెల్ట్, షుస్ రూ.28 వేలు, ఐదవ వ తరగతి రెసిడెన్షియల్ కు ట్యూషన్ ఫీజ్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్, టై, బెల్ట్, షుస్, ట్యూషన్ ఫీజు రూ.42 వేలు చెల్లించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.



మల్టీపర్పస్ సిబ్బందికి సత్కారం

నవతెలంగాణ - శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేయడంతో బుధ వారం శాయంపేట గ్రామపంచాయతీ కా ర్యాలయంలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లను గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసి ల్దార్ సుభాషిని ఆదేశాల మేరకు ఆర్ఐ శరత్ కుమార్ శాలువాలతో సత్కరించారు. ఈనెల 7 నుండి 14 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాల నిర్వాహనకు షెడ్యూలు విడుదల చేయగా గ్రామ స్పెషల్ ఆఫీసర్లు మల్టీపర్పస్ సిబ్బందితో శానిటేషన్ కార్యక్రమాలను నిర్వహించారు. మల్టీపర్పస్ సిబ్బంది చేస్తున్న కృషిని గుర్తించి బుధవారం జరిగిన గ్రామసభలో వారిని శాలువాలతో సత్కరించినట్లు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, మల్టీపర్పస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

శ్రీను మృతికి కారకులైన వారిని శిక్షించాలి..!

- కొత్తతండా వాసుల డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త తండా చెందిన అజ్మీర శ్రీను మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మృతుని బంధువులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలో మృతుని బంధువులు అజ్మీర నరసింహ, జ్యోతి, అజ్మీర వీరన్న, రమేష్, బన్నీ, హుస్సేన్, కిషన్, శ్రీను, రూప్లా ,తదితరులు విలేకరులతో మాట్లాడుతూ ఏ తప్పు చేయకుండా అదే తనకు చెందిన భూక్యా వీరన్న, భూక్యా రవి ఇద్దరు అజ్మీర శ్రీను విపరీతంగా కొట్టడంతో కడుపులో దెబ్బలు తగిలి కమిలి పోయినట్లు బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. దాడు జరిగిన రోజు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని అజ్మీర శ్రీను ఇంటికి వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడినట్లు పేర్కొన్నారు. సాక్ష్యంగా ఉన్నవారిని బెదిరిస్తూ తండాలో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, పరారీలో ఉన్న వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని మృతుని బంధువులు అధికారులను కోరారు.

ముగిసిన అగ్రికల్చర్ విద్యార్థుల ప్రాజెక్టు వర్క్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



వ్యవసాయ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్ట్ వర్క్ బుధవారంతో ముగిసింది చివరి రోజు ఈ విద్యార్థులు కేసముద్రం మండలంలోని కలవల, అమీనాపురం గ్రామాల్లో ప్రాజెక్టు వర్క్‌ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వ్యవసాయ వాతావరణ చిత్రపటాన్ని రంగురంగుల ముగ్గులను వేసి ప్రజలను అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాల అగ్రికల్చర్ విద్యార్థులు సాయికిరణ్, సాయి అరవింద్, వేణు, శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సాయిరాం, ఎండి.సోహెల్, వేదాంత విద్యాసాగర్ రెడ్డి గ్రామంలో ఉన్న వ్యవసాయ భూములు గృహాలతో పాటు సరిహద్దులను క్షుణ్ణంగా చిత్రాల రూపంలో ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న పెద్దలకు వివరించారు. ఈ కార్యక్రమానికి అమీనాపురం రైతులు బొబ్బల యాకోబు రెడ్డి, అరుద్రపు శ్రీనివాస్, ఏరా రమేష్, సామ సుధాకర్, పోతుల రవి, కలవల గ్రామ రైతులు ఆకుల సుధాకర్, వల్లందాస్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయోధ్య పురం పరిధిలోని ఉప ఆరోగ్య కేంద్రాలు గల, గూడూరు-2, భూపతిపేట, టీకా కేంద్రాలను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.అంబరీష్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 12 వారాల లోపు గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలని, మొదటి రెండు చెక్ అప్‌లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ మూడు, నాలుగు పరీక్ష పరీక్షలను, టార్గ్ ఫెసిలిటీ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో, స్త్రీ వైద్య నిపుణురాలు చెక్ చేసి స్కానింగ్ చేయబడునని సాధారణ ప్రసవాలు అన్ని కూడా గవర్నమెంట్ హాస్పిటల్‌లో జరగాలని, రక్తహీనత ఉన్నచో ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను ఇవ్వాలన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలో పిల్లలందరికి కూడా 100 శాతం టీకాలు ఇప్పించాలని పేర్కొనడం జరిగింది.అదేవిధంగా 30 సంవత్సరాల పైబడిన వారందరినీ కూడా,బీపీ,షుగర్ క్యాన్సర్లను స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలని తదుపరి, నమోదు చేయించుకున్న తర్వాత, క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. 9 నెలలు నుండి 5 సంవత్సరాలలో పిల్లలందరికి కూడా విటమిన్-ఏ ద్రావణం తాగించాలని, దీనివల్ల పిల్లలకు కంటి వ్యాధులు రాకుండా కాపాడునని, ఈ కార్యక్రమం,19 వరకు క్యాంపెయిన్ జరుగునని దగ్గర్లో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సంప్రదించాలని కోరడం జరిగింది.

వైద్య సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని వినతి

నవతెలంగాణ-గార్ల

స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ నుండి ఇటీవల డిప్యూటీ షన్ పై బదిలీ చేసిన వైద్య సిబ్బందిని యథావిధిగా కొనసాగించాలని ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, అఖిలపక్షం నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్య కుమార్ కు వినతి పత్రం అందించారు.ఏజెన్సి మండలంగా ఉన్న గార్లలో 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 30 పడకల ఆసుపత్రి లో మండల ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించేవారని ప్రస్తుతం వైద్య ఉన్నతాధికారులు ఇక్కడ పని చేస్తున్న వైద్యులు, సిబ్బందిని జిల్లా హాస్పిటల్ కు ఎటాచ్ చేయడం వలన ఇద్దరు, ముగ్గురు వైద్య సిబ్బందితో మండల ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొందని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం వైద్యం పేదలకు మరింత చేరువగా చేసేందుకు డిప్యూటేషన్ పై బదిలీ చేసిన వైద్యులు, సిబ్బందిని యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వైస్ ఎంపిపి కట్టె బోయిన శ్రీనివాస్, నాయకులు కందునూరి శ్రీనివాస్,బి.హరి నాయక్, యాకూబ్ పాష తదితరులు ఉన్నారు.

మెడ్‌ప్లస్‌లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు మెడ్‌ప్లస్ ఫార్మసీ హైదరాబాద్ నందు ఖాళీగా ఉన్న 50 పోస్టులలో ఫార్మాసిస్ట్, జూనియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్ లకుగాను ఎం.ఫార్మసీ, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, ఎస్.ఎస్.సి ఇంటర్, డిగ్రీ విద్యార్హతలుగా ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు ఉపాధి కల్పనా శాఖ ఆద్వర్యంలో ఈనెల 16న ఉదయం 10.30 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం, మహబూబాబాద్ నందు నిర్వహించే ఈ జాబ్ మేళాలో 18 నుండి 30 సంవత్సరాల నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు సర్టిఫికెట్ల జిరాక్స్‌లతో తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 126 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మూడవ విడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉదయం జనరల్ విభాగంలో 129 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా ముగ్గురు గైరాజరయ్యారని 126 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 307 మంది విద్యార్థులకు 297 మంది పరీక్ష రాసినట్లు 10 మంది గైరాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం జనరల్ విభాగంలో 109 మంది విద్యార్థులకు 109 మంది హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 18 మంది విద్యార్థులకు గాను 17 మంది పరీక్ష రాసినట్లు ఒక విద్యార్థి గైర్హాజరు ఆయన తెలిపారు. డిఇసి సభ్యులు కే.అంజనేయ రాజు తనతో పాటు దేవరుప్పుల గవర్నమెంట్ జూనియర్ కళాశాల సందర్శించినట్లు పేర్కొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

- నాసిరకంగా నిర్మించిన స్మశాన వాటిక బిల్లును రికవరీ చేయాలి

నవతెలంగాణ-గార్ల



నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన స్మశాన వాటికకు చెల్లించిన సొమ్మును రికవరీ చేసి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని రాంపురం ఎ.వెంకటేశ్వర్లు, కె.జగదీష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని రాంపురం గ్రామ పంచాయతీలో నిర్మించిన శ్మశాన వాటికను బుధవారం గ్రామస్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో స్మశాన వాటిక ను నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో 12 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో స్మశాన వాటికను నిర్మించారని ఆరోపించారు.నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కాసులకు కక్కుర్తి పడి నాసిరకంగా నిర్మాణం చేపట్టడంతో సమీపంలో ఉన్న ఏటి వరద తాకిడికి బేస్ మొత్తం కుంగి పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. పటిష్ఠంగా నిర్మాణం చేపట్టాల్సిన గుత్తేదారు పైన పైన సిమెంటు వేయడం, నాణ్యత లేని నాసిరకం పనులు చేపట్టి బిల్లును పొందారని ఆవేదన వెలిబుచ్చారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా నాసిరకంగా చేపట్టిన స్మశాన వాటికను పరిశీలించి వృధాగా చెల్లించిన ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుండ్ల శ్రీనివాస్ రెడ్డి, కె.జయరాజ్, వి.కళ్యాణ్, జగదీష్ తదితరులు ఉన్నారు.

బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాదాన్ని అంతమొందించాలి

నవతెలంగాణ-గార్ల

కేంద్రంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న మత్మోనాద విధానాన్ని అంతమొందించేందుకు లౌకిక వాదులు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎన్.మధు,నియోజకవర్గ ఇంచార్జ్ బాదావత్ ప్రతాప్‌లు కోరారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌యస్ ప్రవీణ్ కుమార్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం జన్వాడ గ్రామంలో దళిత క్రిస్టియన్ మైనారిటీలపై ఆర్‌యస్‌యస్, బిజెపి గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ తీవ్ర గాయాల పాలైన మైనారిటీలను పరామర్శించడానికి వెళుతున్న ప్రవీణ్ కుమార్‌ను అక్రమంగాఅరెస్టు చేయడం సరైనది కాదని విమర్శించారు.దేశంలో అంబేద్కర్ రాసిన లౌకిక రాజ్యాంగం అమల్లో ఉండగా దుర్మార్గపు బిజెపి, ఆర్‌యస్‌యస్ గుండాలు మానవతా విలువలు లేని మనుస్మృతినీ అనుసరిస్తూ క్రిస్టియన్, ముస్లిం మైనారిటీలపై పదే పదే దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. అరెస్టు చేసిన ప్రవీణ్ కుమార్‌ను విడుదల చేసి, తక్షణమే దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘు,నియోజక వర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న, జిల్లా ప్రధానకార్యదర్శి బూర్గుల కరుణాకర్, జిల్లా నాయకులు కేసుపాక కృష్ణ, జిల్లా బివిఎఫ్ అధ్యక్షులు ఇసంపల్లి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తాండ్ర కుమార్ వర్ధంతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



యంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తూ మరణించిన అమర జీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి కేసముద్రం మార్కెట్‌యార్డులో ఎంసిపిఐయు, ఏఐసిటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపిఐయు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ తాండ్ర కుమార్ కార్పొరేటర్‌గా, శాసనసభ సభ్యునిగా ఎంసిపిఐ(యు)అభ్యర్థిగా పోటీ చేశారని, ఆయన అణగారిన ప్రజల పక్షాన ఉండి రాజకీయంగా సైద్ధాంతికంగా ప్రజలను చైతన్యం చేస్తూ వచ్చారన్నారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చ నాయక్, మండల కమిటీ సభ్యులు ధారావత్ రమేశ్, కార్మిక సంఘం సభ్యులు సింగిరెడ్డి కర్నాకర్, అంగోత్తు భీమ, బానోతు పంతులు నాయక్, బానోత్ శ్రీను, బిచ్చు, గుగులోతు హేమ్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో రహదారి భద్రత వారోత్సవాలు







నవతెలంగాణ-బయ్యారం

మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ ఎల్. శ్రీనివాసరావు వాహనదారులకు పలు సూచనలు చేశారు. యువత రోడ్డు ప్రమాదాలకు గురై విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. వాహనాలు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహన చోదకుడితో పాటు వాహనానికి బీమా అవసరమని, హెల్మెట్ ధరించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అనిల్, రజిత తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలని వాటిని నివారించడంలో అందరూ బాధ్యతగా ఉండాలని మరిపెడ ఎస్సై తెహేర బాబా అన్నారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి రాజీవ్ గాంధీ విగ్రహం, కార్గిల్ సెంటర్ వరకు హెల్మెట్ ధరించి, ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తెహేర బాబా మాట్లాడుతూరోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరిపెడ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి, రోడ్డు నియమాలు అనుసరిస్తూ హెల్మెట్ దరించి వాహనాలు నడుపుతున్న వారికి మహబూబాబాద్ జిల్లా పోలసుల తరుపున అభినందనలు తెలుపుతూ గులాబీ పువ్వులు, స్వీట్స్ ఇచ్చి వారిని ప్రోత్సహించారు. రోడ్డు భద్రత అందరు బాధ్యత అని వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ లేనిది బయటికి రావద్దన్నారు. ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ, సీరోల్, చిన్న గూడూరు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, మరిపెడ యూత్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ : రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జనవరి 15 నుంచి ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రతా మాసంగా ప్రకటించినందున ఈ నెల మొత్తం మహబూబాబాద్ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి వివిధ రకాల కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు రోడ్డు భద్రత మరియు హెల్మెట్ ధరించడం, అతివేగం, ప్రమాదల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలిపారు. బుధవారం రోడ్డు భద్రత మాసంలో చివరి రోజు కావున జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది అధికారులు, విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించినట్లు తెలిపారు అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో హెల్మెట్ వాడే వారికి చాక్లెట్ ఇచ్చి, హెల్మెట్ లేని వారికీ పువ్వు ను అందించి అవగాహనా కల్పించారు. రోజురోజుకు పెరుగుతున్న వాహనాలు, ప్రయాణికులు జాగ్రత్తలు పాటించకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, అతివేగం, ప్రమాదకర డ్రైవింగ్, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్లు మాట్లాడటం వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. స్పీడ్ గన్‌లు, బ్రీత్ ఎనలైజర్లు ద్వారా కొంతమీరకు రోడ్డు ప్రమాదాలు నిరవాణ అవుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడికి ఉందని, నిబంధనలకు కట్టుబడి ఉన్న పౌరులను గుర్తించి మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ తరపున ప్రశంసలు అందించడం జరుగుతుంది అని ఎస్పీ అన్నారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించాలని, అతివేగాన్ని నివారించాలని విజ్ఞప్తి చేసారు.అలాగే మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం సాహించేది లేదన్నారు. లైసెన్సు లేని తక్కువ వయస్సు పిల్లలు వాహనాలు నడిపితే బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కూడా ఇవ్వబడుతుంది ఎస్పీ తెలిపారు.



గార్ల : వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు,ఇతరుల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తూ పోలీసులకు సహకరించాలని ఎస్సై ఎస్ జీనత్ కుమార్ కోరారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఎస్సై జీనత్ కుమార్ అధ్వర్యంలో బుధవారం పోలీసు లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తున్న వాహన దారులకు చాక్లెట్‌లు అందిస్తూ వినూత్న రీతిలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని,కారు నడిపే వారు సీటు బెల్ట్ లు తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు,హెూం గార్డులు పాల్గొన్నారు.

చింతలవట్టివాగు, గబ్బిలాల మడుగులో మండే మెలిగే పండుగ





నవతెలంగాణ-గూడూరు

చింతల వట్టివాగు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద బుధవారం మండే మెలిగే కార్యక్రమం ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాల డోలు వాయిద్యాల మధ్య మధ్య ఘనంగా నిర్వహించారు. తోరణాలు కట్టుడు, వనదేవతల గద్దెలను శుద్ధి చేసే కార్యక్రమం, ఒడిబియ్యం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి దారం సిద్ధు, జాతర కమిటీ అధ్యక్షులు పెనుక నాగయ్య, జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి ఈసం సహదేవులు, ప్రధాన కార్యదర్శి కారం లక్ష్మయ్య, కమిటీ నిర్వాహకులు, జడ్పిటిసి గుగులోత్ సుచిత్ర, మాజీ ఎంపీటీసీ ఐలబోయిన సమ్మక్క, ఆదివాసి ఉద్యోగులు పెనుకా ప్రభాకర్ ఐలబోయిన వీరయ్య, బత్తుల శ్రీనివాస్,వివిధగ్రామాల ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

గబ్బిలాల మడుగులో...

శ్రీ శ్రీ సమ్మక్క సారలమ్మ గబ్బిలాల మడుగు జాతర మండ మెలిగే కార్యక్రమం సాంప్రదాయాల ప్రాకారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మక్క ప్రధాన పూజారి కోటెం కృష్ణ ఆధ్వర్యంలో వన దేవత పసుపు కుంకుమ చిరసారె ఇప్పపువ్వు సారా నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షుడు అర్రేం వీరస్వామి, ఉపాధ్యక్షుడు పర్శిక వీరస్వామి, ప్రధాన కార్యదర్శి అర్రేం భూపాల్, కోశాధికారి పూనెం వీరస్వామి, పూజారులు రమేష్, అశోక్, భరత్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, విక్రమ్, వల్యనంద స్వామి, భరత్ నాయక్, రాముడు నాయక్, మెత్తిలాల్, చందులాల్, ఈశ్వర్, సంగూలాల్ తదితరులు పాల్గొన్నారు.



ఇద్దరిని హత్య చేసిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-గూడూరు

మంగళవారం మధ్యాహ్నం మండల కేంద్రంలో జంట హత్యలకు కారణమైన నిందితుడు శివరాత్రి కుమార స్వామి అరెస్ట్ చేసినట్లు గూడూరు సిఐ పనిధర్ తెలిపారు. మృతుడు సమ్మయ్య భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అరెస్ట్ చేసి రిమాండ్ కొరకు కోర్టుకు హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

ఎంపిడిఓగా జలేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-లింగాలఘనపురం



నూతనంగా జనగామ జిల్లాకు బదిలీపై వచ్చిన జలేందర్ రెడ్డి లింగాల ఘణపురం ఎంపీడీవోగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జలేందర్ రెడ్డి గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లింగాల ఘణపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్, సూపరింటెండెంట్ సీతారాం నాయుడు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను వినియోగించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బ్యాంకు సేవలను వినియోగించాలని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ అబ్దుల్ రహీం సూచించారు. బుధవారం మండలంలోని మీదికొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంట ఋణాలు, వ్యక్తిగత ఋణాలను ఎన్పీఏలు ఎక్కువగా ఉండకుండా రెగ్యులర్‌గా ఉన్నవారికి బ్యాంకు అనేక సేవలను అందిస్తున్నదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మారి సంస్థ చైర్మన్ నాగరబోయిన యాదగిరి, బ్రాంచ్ మేనేజర్ శేఖర్ బాబు, ఫీల్డ్ ఆఫీసర్ కట్ట స్వామి, సీఎస్పీ జోగు వసంతకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ



జనగామ ఏసీపీగా బదిలీపై వచ్చిన దామోదర్ రెడ్డి బుధవారం బాధ్యతలను చేపట్టారు. హనుమకొండలో ఏసీపీగా బాధ్యతలు నిర్వహించిన దామోదర్ రెడ్డి జనగామకు, జనగామలో ఏసీపీగా పనిచేస్తున్న దేవేందర్ రెడ్డి హనుమకొండ ఏసీపీగా బదిలీపై వెళ్లారు. జనగామ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ రెడ్డికి జనగామ సీఐ రఘు, ఎస్ఐలు సృజన్ కుమార్, అరుణ్ కుమార్, తిరుపతి, శ్వేత పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్వేత

నవతెలంగాణ-తరిగొప్పుల



నూతన ఎస్సైగా శ్వేత బాధ్యతలు బుధవారం స్వీకరించారు. గతంలో గీసుకొండ ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై మండలానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శ్వేత మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీపడేది లేదని, అన్ని రాజకీయ పార్టీలు ప్రజలుసహకరించాలని, ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

బాధ్యతలను స్వీకరించిన సీఐ బానోతు రాజు

నవతెలంగాణ-గూడూరు



గూడూరు సర్కిల్ సిఐగా భానోతురాజు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. గూడూరులో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఫణిదర్ బదిలీ కాగా బానోతు రాజు బాధ్యతలను స్వీకరించారు. సందర్భంగా పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దవంగర ఎంపీడీవోగా వేణుమాధవ్

నవతెలంగాణ-పెద్దవంగర



పెద్దవంగర ఎంపీడీవోగా వేణుమాధవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా వేంసూరు ఎంపీడీవోగా పని చేస్తూ ఆయన మండలానికి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన వేణుగోపాల్ రెడ్డి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి బదిలీపై వెళ్లారు. వేణు మాధవ్‌కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి, ఘనంగా స్వాగతం పలికారు. వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో మహాలక్ష్మి పథకం పై సమీక్షించి, పలు సూచనలు చేశారు. మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీఓగా ఉమాదేవి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



స్టేషన్‌ఘనపూర్ నూతన ఎంపీడీఓగా మానే ఉమాదేవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో భాగంగా భువనగిరి యాదాద్రి, జిల్లా తుర్కపల్లి నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, మండల నాయకులు, అధికారుల సమన్వయంతో అన్ని రకాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

పాలకుర్తి ఎంపీడీవోగా రాములు

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి ఎంపీడీవోగా ఆవుల రాములు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.పాలకుర్తి ఎంపీడీవోగా పనిచేసిన వనపర్తి అశోక్ కుమార్ ఖమ్మం జిల్లాకు బదిలీ కాగా, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం ఎంపీడీవోగా పనిచేసిన ఆవుల రాములును పాలకుర్తి ఎంపీడీవోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రాములు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రత్యేక అధికారుల పాలన సందర్భంగా ప్రత్యేక అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని కోరారు. ఎంపీడీవో రాములును పలు రాజకీయ పార్టీల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మరిపెడ ఎంపీడీవోగా గద్దే రేవతి

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఎంపీడీవోగా గద్దె రేవతి బాధ్యతలను స్వీకరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో కే.దన్ సింగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఎంపీడీవోగాబదిలీపై వెళ్లారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ ఎంపీడీవోగా పనిచేస్తున్న గద్దే రేవతి బదిలీపై మరిపెడ మండల ఎంపీడీవోగా వచ్చారు.నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఎంపీపీ అరుణ రాంబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ శేషాయనం,ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండలాధ్యక్షులు దొంతు లెనిన్, మాజీ ఎంపీటీసీలు తాళ్లపల్లి రఘురాం, జక్కి నారాయణ, కొమ్ము నరేష్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

బయ్యారం ఎంపీడీవోగా శ్రీనివాసరావు

నవతెలంగాణ-బయ్యారం



మండల ఎంపీడీవోగా శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న సత్యనారాయణ రెడ్డి సూర్యపేట జిల్లాకు బదిలీ అవ్వగా, ఎర్రుపాలెం మండలం ఎంపీడీవోగా పనిచేస్తున్న శ్రీనివాసరావు బదిలీ పై మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు.

విధుల్లో చేరిన ఎస్సై, ఎంపీడీవో

నవతెలంగాణ-చిన్నగూడూరు





మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఝాన్సీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామారావు బుధవారం విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. డోర్నకల్ పోలీస్ స్టేషన్ నుండి ఇక్కడికి వచ్చినట్లు ఝాన్సీ తెలిపారు. భద్రాది కొత్తగూడెం నుండి బదిలీలో భాగంగా వచ్చినట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో శ్యాంసుందర్ భూపాలపల్లికి వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై ఝాన్సీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలందరూ సహకరించాలని కోరారు.

కేసముద్రం ఎంపీడీవోగా సుబాసిని

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండల కేంద్రానికి నూతనంగా ఎంపీడీవోగా సుహాసిని బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా తలాడ మండలం నుండికేసముద్రం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు .

నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-బంజారాహిల్స్

నిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈనెల జరగనున్న 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. బుధవారం హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసి వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. 16న ఇందిరాపార్క్ వద్ద



జరగనున్న మహాధర్నాలో నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు బీజేపీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. విదేశాల్లో ఉన్న నల్ల డబ్బు తీసుకొచ్చి ఒక్కొక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామన్న వాగ్దానం ఏమైందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు చేసిన పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని చెప్పారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, నిమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహులు, జాయింట్ సెక్రటరీ వెంకటేష్, నిమ్స్ సీఐటీయూ, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కంపచెట్లలో పసికందు లభ్యం

సూర్యాపేట ఏరియాస్పత్రిలో చికిత్స

నవతెలంగాణ-మఠంపల్లి

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని సుల్తాన్‌పూర్‌తండాలో గుర్తు తెలియని వ్యక్తులు పసికందును కండ్లు తెరవకముందే కంపచెట్ల మధ్య వదిలేశారు. పసికందు ఏడుపు విని స్థానికులు గుర్తించి అంగన్వాడి టీచర్ ఉమా, ఆశావర్కర్ శాంతికి తెలియజేశారు. వారు ఐసీడీఎస్ అధికారులకు విషయం చెప్పగా.. జిల్లా వెల్ఫేర్ అధికారి సాయి, హెల్ప్‌లైన్ అధికారి వంశీ వచ్చి పసికందును సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి చికిత్స అందించారు. ఈ ఘటనపై సీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. కంప చెట్లలో వదిలేయడం వల్ల పసికందుకు ముండ్లు కుచ్చుకున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని వైద్యులు తెలిపారన్నారు.



గూడెం బీఆర్ఎస్‌కు భారీ షాక్

- పలువురు మున్సిపల్ కౌన్సిలర్స్, నాయకులు కాంగ్రెస్ గూటికి..
- భట్టి సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పలువురు మున్సిపల్ కౌన్సిలర్స్, మహిళా కౌన్సిలర్స్ భర్తలు, నాయకులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. బుధవారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్స్, నాయకులు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాం దాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరు గత అసెంబ్లీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. ఆ పార్టీ గెలుపునకు పనిచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించి అధికారంలోకి రావడం, స్థానికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఓటమి పాలుకావడంతో వారు తిరిగి గతంలో పనిచేసిన కాంగ్రెస్ గూటికి చేరడం చర్చనీయాంశంగా మారింది.

బైక్‌ను ఢీకొట్టిన కారు.. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మృతి


(ఫైల్)

నవతెలంగాణ-హయత్‌నగర్

హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి కారు బైక్‌ను ఢీకొట్టడంతో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రాణం కోల్పోయారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలానికి చెందిన మహమ్మద్ సాదిక్ అలీ(40) చార్మినార్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి అతను పని ముగించుకుని నారాయణగూడ ఎక్సైజ్ ఎస్ఐ ఖాజావలీ మొయినుద్దీన్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఎల్బీనగర్ నుంచి మలక్‌పేట్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎల్బీనగర్‌లో ఉన్న ప్రభుత్వ పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగా కారు రాంగ్ రూట్‌లో వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. దాంతో సాదిక్ అలీకి తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. ఖాజావలీ మొయినుద్దీన్ ఎల్బీనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కారు నడిపిన అరవింద్ అనే వ్యక్తికి సైతం తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- బాధ్యులైన పోలీసు అధికారులను మండలికి పిలవాలి
- బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు పిటిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండలో బహిరంగ సభ సందర్భంగా తమ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రయాణిస్తున్న బస్సుపై ఎన్ఎస్‌యూఐకి చెందిన వారు కోడి గుడ్లు, రాళ్లతో దాడి చేయడాన్ని బీఆర్ఎస్ సభ్యులు తాతా మధు ఖండించారు. రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బుధవారం శాసనమండలిలో ఆయన ఈ అంశంపై పిటిషన్ ఇచ్చారు. ఈ ఘటనలో తమ పార్టీ ప్రజాప్రతినిధులు భయభ్రాంతులకు గురయ్యారని చెప్పారు. నల్లగొండలో పది, పదిహేను నిమిషాల వరకు ఏం జరుగుతుందో అర్థం కాలేదన్నారు. శాంతిభద్రతలను కాపాడ్డంలో అక్కడున్న పోలీసు అధికారులు విఫలమయ్యారని అన్నారు. అల్లరి మూకలను అరికట్టలేదని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగిందన్నారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీసు అధికారులను శాసనమండలికి పిలిచి మందలించాలని కోరారు. ఇది బీఆర్ఎస్ సభ్యులపై దాడి కాదనీ, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆయన అభివర్ణించారు.

ప్రివిలేజ్ కమిటీకి అప్పగించాం : గుత్తా

నల్లగొండలో సభకు వెళ్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దాడి జరిగిన ఘటనపై తనకు ఫిర్యాదు అందిందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. ఆ అంశాన్ని ప్రివిలేజ్ కమిటీకి అప్పగించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు దీన్ని పరిశీలించాలని కోరారు.

స్థానిక విక్రేతల స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని వేడుక చేస్తున్న ఫ్లిప్‌కార్ట్

నవతెలంగాణ : ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ వాతావరణంలో, ఫ్లిప్‌కార్ట్ ఒక మార్గదర్శక శక్తిగా నిలుస్తుంది, స్థానిక ఉత్పత్తుల యొక్క గొప్పతనాన్ని జాతీయ మార్కెట్స్ కు తీసుకురావటం ద్వారా భారతదేశంలోని శక్తివంతమైన దక్షిణ ప్రాంతానికి చురుకుగా సహకరిస్తుంది. ఈ ప్రాంతం యొక్క విభిన్న సంస్కృతి మరియు విలక్షణమైన ఉత్పత్తులపై లోతైన అవగాహనను ప్రదర్శిస్తూ, ఫ్లిప్‌కార్ట్ ఎక్కువ మంది ఇష్టపడే ఆన్లైన్ షాపింగ్ ప్లాట్ఫారమ్గా తమ స్థానాన్ని పటిష్టం చేసుకోవడమే కాకుండా స్థానిక అమ్మకందారులను బలోపేతం చేయడంలో మరియు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలను ఉత్తేజపరచడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషించింది. స్థిరత్వం, ఆవిష్కరణ మరియు నాణ్యత పట్ల నిబద్ధతను ప్రతిధ్వనించే ప్రయాణాన్ని ప్రారంభించి, ఫ్లిప్‌కార్ట్ ప్లాట్ఫారమ్లో దక్షిణ భారత ప్రాంతానికి చెందిన విక్రేతలు విజయానికి సంబంధించిన అద్భుతమైన కథనాన్ని అల్లారు. కర్నాటక, కేరళ మరియు తెలంగాణ వంటి విభిన్న రాష్ట్రాల నుండి వచ్చిన ఈ ఔత్సాహిక వ్యక్తులు ప్రత్యేకమైన వ్యాపార సాధనల ద్వారా తమ ఆశయాలను సాధించుకునే మార్గాన్ని రూపొందించారు. వారి కథలు దక్షిణాది వ్యవస్థాపక స్ఫూర్తి యొక్క సారాంశాన్ని కలిగి ఉంటాయి.

ఇనార్బిట్మాల్ సైబరాబాద్లో నెలరోజుల క్రాస్‌వర్డ్ బుక్ ఫెయిర్

నవతెలంగాణ-హైదరాబాద్: పుస్తక ప్రియులారా, సైబరాబాద్ ఇనార్బిట్ మాల్లో 9ఫిబ్రవరి 2024 నుండి 9 మార్చి 2024 వరకు పుస్తకాలతో నెల రోజుల పాటు ప్రేమాయణం సాగించవచ్చు. సాహిత్య స్వర్గధామంగా మాల్ రూపాంతరం చెందుతున్నందున పాఠకులను స్వాగతించడానికి క్రాస్‌వర్డ్ సిద్ధంగా ఉంది. అది ఫిక్షన్ అయినా లేదా నాన్ ఫిక్షన్ అయినా, ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది. ఈ జాతర ఆసక్తిగల పాఠకులను మాత్రమే కాకుండా ప్రారంభకులను కూడా ఆకర్షించి, వారిని నడిచే గ్రంథాలయాలుగా మారుస్తుంది. విస్తృతమైన పుస్తకాల సేకరణకు మించి, ఈ క్రాస్‌వర్డ్ ఫెయిర్ మార్చి 9 వరకు ప్రతి వారాంతంలో జరిగే కార్యకలాపాలతో అదనపు ఉత్సాహాన్ని ఇస్తుంది. శనివారాల్లో, సందర్శకులు, జూనియర్ సందర్శకులు కథ చెప్పే ప్రపంచంలో మునిగిపోతారు. డీఐవై క్రాఫ్ట్ సెషన్లలో పాల్గొనవచ్చు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,180	▼ 660
22 క్యారెట్లు	57,000	▼ 600
కిలో వెండి	77,000	▼ 1500



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 124
రిటైల్ (లైవ్)	రూ. 146
స్కిన్‌తో	రూ. 212
స్కిన్‌లెస్	రూ. 241

గ్రామీణ బంద్‌కు సన్నద్ధమవుతున్న కార్మిక వర్గం



- ర్యాలీలు, సన్నాహక సమావేశాలు
- 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్

నవతెలంగాణ- విలేకరులు

ఈనెల 16న జరగనున్న దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌కు కార్మికులు, కర్షకులు, ప్రజలు సన్నద్ధమ వుతున్నారు. బుధవారం జిల్లా, మండ ల కేంద్రాల్లో సమ్మె సన్నాహకంగా ర్యాలీలు, సమావేశాలు జరిగాయి. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరు రాములు మాట్లాడుతూ.. గత తెలంగాణ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను దుర్వినియోగం చేసిం దని ఆరోపించారు. అనుభవం లేని కార్మిక మంత్రిని నియమించి కార్మికుల కు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అలాగే, కేంద్రంలోని ప్రజా, కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా 16న జరగనున్న సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు, ఐఎఫ్‌టీయూ సెంట్రింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వాస్తు మార్బుల్స్ కంపెనీ హమాలీ గేట్ మీటింగ్ బైరాములగూడలో సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ సమ్మె వివరా లు వెల్లడించారు. ఉప్పల్ పారిశ్రామిక వాడలో సీఐటీయూ, బీఆర్‌టీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఢిల్లీలో రైతులపై జరిగిన దాడిని ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యం లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. టేకులపల్లిలో ఎస్‌కే ఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాల యం ఎదుట నిరసన తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వ హించారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ మాట్లాడారు.

సబ్ స్టేషన్‌లో ఆపరేటర్ దారుణ హత్య

భూతగాదాలపై అనుమానం

- ఘటనాస్థలాన్ని సందర్శించిన మెదక్ డీఎస్పీ ఫణిందర్, సీఐ కేశవులు



నవతెలంగాణ- కొల్చారం

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఆపరేటర్ మంగళవారం రాత్రి హత్యకు గురయ్యాడు. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన తట్కురి నరేష్(35) సబ్ స్టేషన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తలపై, మెడపై పదునైన ఆయుధాలతో దాడి చేయడంతో నరేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యుత్ ఉపకేంద్రం గ్రామాలకు దూరంగా ఉండటంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉప్పు లింగాపూర్ గ్రామంలో నరేష్‌కు కొంతకాలంగా భూతగాదాలు ఉన్నట్టు తెలిసింది. ఆ తగాదాల కారణంగానే నరేష్‌ను ఎవరైనా చంపి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ రమేష్ అటువైపుగా వెళ్తూ సబ్ స్టేషన్‌లో ఎవరు కనిపించకపోవడంతో లోపలికెళ్లాడు. నరేష్ రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించాడు. వెంటనే ఈ విషయాన్ని కొల్చారం పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసు జాగిలాలను తెప్పించి ఘటనస్థలాన్ని పరిశీలించగా.. జాగిలం కొంగోడు వైపు కొద్ది దూరం వెళ్లి ఆగిపోయింది. సంఘటన స్థలాన్ని మెదక్ డీఎస్పీ ఫణిందర్, మెదక్ రూరల్ సీఐ కేశవులు, కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ గౌస్ పరిశీలించారు. సీఐ కేశవులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేణుకకు కలిసొచ్చిన సీనియార్టీ..సిన్సియార్టీ

రాజ్యసభకు ఎంపిక



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి పేరు ఖరారైంది. ఆమెతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అనిల్‌కుమార్ యాదవ్‌ను తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా ఏఐసీసీ బుధవారం ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి వద్దిరాజు రవిచంద్రకు మరోసారి అవకాశం దక్కింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 స్థానాలకు గాను 16 సీట్లను దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు రచిస్తోంది. దీనిలో ఖమ్మం కీలకమైన సీటు కావడంతో ఇక్కడున్న సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభకు రేణుకాచౌదరిని అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ వద్దిరాజును ఎంపిక చేసి ఉండొచ్చని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కాంగ్రెస్ పార్టీలో రేణుకాచౌదరితో పాటు రాజ్యసభ అభ్యర్థిత్వం కోసం పలువురు సీనియర్లు పోటీ పడ్డారు. ఒక దశలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ సైతం తెలంగాణ నుంచి రాజ్యసభ లేదా లోకసభకు పోటీ చేయాలనే డిమాండ్ ముందుకొచ్చింది. సీనియర్ నేతలు రేణుకాచౌదరి, మాజీ మంత్రులు జానారెడ్డి, చిన్నారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు పేర్లు ప్రముఖంగా వినిపించాయి. కాంగ్రెస్ అధిష్టానం సీనియార్టీతో పాటు పార్టీకి విధేయురాలిగా ఉంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పదికి తొమ్మిది స్థానాలు దక్కేందుకు తోడ్పడిన రేణుకాపై విశ్వాసం ఉంచినట్టు తెలుస్తోంది. రేణుకాచౌదరి గతంలోనే ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించారు. కేంద్ర మంత్రిగానూ పనిచేసిన అనుభవం ఆమెకు ఉంది. రేణుకా 2012 నుంచి 2018 వరకు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 1999, 2004 లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి గెలిచారు. ఆ తర్వాత 2009, 2018 ఎన్నికల్లో ఓడిపోయారు. రాజకీయంగా అనేక ఒడిదుడుకులు ఎదురైనా రేణుకాచౌదరి మాత్రం 'ఫైర్‌బ్రాండ్'గా తన ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు.

వక్ఫ్ భూములు కాపాడండి : అక్బరుద్దీన్ ఒవైసీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్‌భూముల్ని స్వాధీనం చేసుకోవాలని ఎంఐఎం శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. 20 ఏండ్లుగా తాను ఇదే అంశంపై మొత్తుకుంటున్నా, ఒక్క అడుగు కూడా ముందుకు పడట్లేదని చెప్పారు. బుధవారం రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం దీనిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశించిందనీ, అది ఎటుపోయిందో అర్థంకావట్లేదన్నారు. రంజాన్ మాసం దగ్గరకు వస్తున్నా, మశీదులు, మదర్సాలు, ఛిల్లాలు, దర్గాల్లో సౌకర్యాల కల్పన ఇంకా ప్రారంభంకాలేదన్నారు. ప్రభుత్వం తక్షణం నిధులు విడుదల చేసి, ఏర్పాట్లు చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం చెల్లించకపోవడంతో, విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు వారు అంగీకరించట్లేదనీ, దీనివల్ల చదువు పూర్తయినా ఉద్యోగాలు, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వివరించారు. సర్టిఫికెట్లు నిలిపివేయవద్దని ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కళాశాలల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలనీ, కులగణన త్వరగా చేపట్టి, జనాభా ప్రాతిపదికగా ఆయా వర్గాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరపాలని విజ్ఞప్తి చేశారు. గతంలోకంటే భిన్నంగా దాదాపు 45 నిముషాలసేపు ఆయన పలు సమస్యలపై శాసనసభలో మాట్లాడటం గమనార్హం. ఇదే అంశంపై చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలు నాయక్ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రతిపక్షనాయకుడిగా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ కొత్త ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వకుండా ప్రజల్ని మరోసారి మోసం చేసే చేష్టలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు అర్థంతరంగా సభ నుంచి ఎందుకు వెళ్లిపోయారని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ప్యానెల్ స్పీకర్ రేవూరి ప్రకాష్‌రెడ్డి...వాళ్లను రమ్మని విజ్ఞప్తి చేయగలమే కానీ, తీసుకురాలేం కదా! అని అన్నారు.

సీనియర్ నేత కడియంపై విమర్శలా?

- పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

దళిత నాయకులు, సీనియర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతుంటే కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా విమర్శించడం సరికాదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ పార్టీకి చెందిన ఒక సభ్యుడు మాట్లాడుతుంటే 20 సార్లు మైక్ కట్ చేశారనీ, కొత్త సభ్యులు మాట్లాడుతుంటే రెచ్చగొడుతున్నారని వాపోయారు. కేసీఆర్‌ను దూషించి తెలంగాణ భాష అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అండ్ కో రేవంత్ రెడ్డి, తెలంగాణ ముద్ర, తెలంగాణ తల్లి ఇలా అన్నింటినీ మారుస్తున్నారని వాపోయారు.

ఎన్నికల 'ప్రపంచం'

2024లో 50కి పైగా దేశాల్లో ఎలక్షన్స్

- మొత్తం జనాభాలో 45 శాతం ఓట్లు ఇక్కడే
- భారత్‌లోనూ ఈ ఏడాదే ఓట్ల పండగ
- ఇప్పటికే పాక్ వంటి కొన్ని దేశాల్లో ముగిసిన ప్రక్రియ
- ఎన్నికల నిర్వహణలో భారత్‌తో సహా పలుదేశాల ప్రదర్శన దారుణం

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 50కి పైగా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రపంచం మొత్తం జనాభాలో 45 శాతం ఓట్లు ఈ దేశాల నుంచే ఉండటం గమనార్హం. భారత్‌లోనూ ఈ ఏడాదే ఎన్నికలు జరగనున్నాయి. పాక్ వంటి కొన్ని దేశాల్లో ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ ముగిసింది. అధికారం ఎవరిదనే విషయంలో తుది ఫలితాల కోసం ఎదురు చూస్తున్నది. అయితే, ఆయా దేశాల్లో ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు సంబంధించి పలు అంతర్జాతీయ సంస్థలు తమ అధ్యయనాల్లో ఆందోళన వెలిబుచ్చాయి. ఇందులో భారత్‌తో సహా పలు దేశాల ప్రదర్శన అంత సానుకూలంగా లేవని వెల్లడైంది. ఈ సంస్థల వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ దేశాల్లో ఎన్నికలు ఎంత స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయో అంచనా వేస్తే, వాటిలో చాలా దేశాల్లో ప్రజాస్వామ్యం తిరోగమనంలో ఉందని తెలుస్తున్నది. కొన్ని దేశాల్లో మాత్రమే సానుకూలత ఉండటం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరగటం, అనేక దేశాల్లో ఈ సంవత్సరం ఎన్నికలు జరగటంతో.. 2024 చరిత్రలో అత్యధికంగా పోల్ అయిన ఓట్లను చూడవచ్చని అంచనాలు సూచిస్తున్నాయి.

ఈ ఎన్నికలలో ఎక్కువ భాగం ఆసియా, యూరప్, ఉత్తర అమెరికాలో కేంద్రీకృతమై ఉన్నాయి. ఆఫ్రికా, దక్షిణ అమెరికా నుంచి కొన్ని దేశాలు కూడా ఈ సంవత్సరం ఇప్పటికే తమ దేశ నాయకులను ఎన్నుకున్నాయి. ఐరోపాలోని యూరోపియన్ పార్లమెంట్‌కు మాత్రమే ఓటు వేస్తున్న, తమ దేశ ప్రభుత్వాన్ని ఎన్నుకోని దేశాలు ఎన్నికల మూడ్‌లో ఉన్నాయి.

ఆఫ్రికాలోని ద్వీపసమూహ దేశమైన కొమొరోస్ 2022 సూచికలో అత్యంత దారుణంగా ఉన్నది. వార్తా నివేదికల ప్రకారం.. ప్రెసిడెంట్ అజాలి అసోమాని జనవరిలో నాలుగోసారి తిరిగి ఎన్నికయ్యారు. ఈ పోల్‌ను ప్రతిపక్షాలు 'మోసపూరితం'గా అభివర్ణించాయి. ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరించటంతో ఓటింగ్ శాతం చాలా తక్కువగా 16 శాతంగా నమోదైంది.

భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌తో సహా ఉపఖండంలోని దేశాలు ఇండెక్స్‌లో మధ్యస్థంగా లేదా దిగువ భాగంలో ఉన్నాయి. సాధారణ ఎన్నికల అనంతరం పాకిస్థాన్‌లోని రెండు ప్రధాన పార్టీలు ప్రధానమంత్రి ఎవరనే దానిపై పోరాడుతున్నాయి. పోలింగ్ రోజున మొబైల్ ఇంటర్నెట్ షట్ డౌన్ కావటంతో ఫలితాలు ఆలస్యమయ్యాయి.

ఇటీవల, భారత్‌లోని చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నికలో బీజేపీ అభ్యర్థిని విజేతగా ప్రకటించిన తీరుపై సుప్రీంకోర్టు తీవ్రంగా విమర్శించింది. ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్‌లను తారుమారు చేస్తున్నట్టు వీడియోలలో కనిపించింది. భారత ప్రధాన న్యాయమూర్తి దీనిని "ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం" చేయటంగా అభివర్ణించారు.

రష్యా, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, కంబోడియా, మంగోలియా వంటి తోటి ఆసియా దేశాలు కూడా సూచికలో సాపేక్షంగా తక్కువ స్థానంలో ఉన్నాయి. భారత్ 0.53 స్కోరుతో ఇండెక్స్ మధ్యలో ఉంది. 2012 నుంచి 2022 మధ్య న్యాయమైన ఎన్నికల సూచికలో మార్పు ఇండెక్స్‌లో భారత్ ప్రదర్శన ఆశించినంతగా లేదు. భారత్‌తో పాటు కొమొరోస్, హంగేరి, బంగ్లాదేశ్, పోలాండ్, ఎల్ సాల్వడార్ గత దశాబ్దంలో ఇండెక్స్ అత్యంత క్షీణించిన దేశాలలో ఉన్నాయి. ఉజ్బెకిస్తాన్, రొమేనియా, టోగో దేశాలు గత దశాబ్దంలో ఇండెక్స్‌లో అభివృద్ధిని కనబర్చాయి.

బీపీఎల్ మహిళలకే ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

- మండలిలో ఏవీఎన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) కింద ఉన్న మహిళలకే ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని బీజేపీ సభ్యుడు ఏవీఎన్ రెడ్డి చెప్పారు. బుధవారం శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పన్ను కట్టే స్తోమత ఉన్న వారికి ఉచిత ప్రయాణాన్ని ఎందుకు వర్తింపచేస్తున్నారని ప్రశ్నించారు. విద్యార్థులకు ఇస్తున్నట్టుగా బీపీఎల్ కింద ఉన్న మహిళలకు బస్సుపాస్ ఇవ్వాలని సూచించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని సోలార్ పవర్ అందిస్తే శాశ్వత పరిష్కారమవుతుందని కోరారు. మండలానికో అంతర్జాతీయ పాఠశాల కాకుండా రెండు, మూడు ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. మండలాల్లోని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. 317 జీవో అశాస్త్రీయమనీ, స్థానికత ఆధారంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తేవాలని సూచించారు.

స్పౌజ్, నాన్ స్పౌజ్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఖాళీలు లేకుంటే సూపర్ న్యూమరరీ పోస్టులను సృష్టించాలని కోరారు. సాగు భూములకే రైతుబంధు వర్తింపచేస్తామన్నారనీ, వాటిని ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. కౌలు రైతులకు భూయజమాని ఒప్పంద పత్రం ఇస్తారా?అని అడిగారు. అలాంటప్పుడు వారిని ఎలా గుర్తిస్తారని అన్నారు. విద్యాభివృద్ధికి ఈ బడ్జెట్ కేటాయింపులు సరిపోవని చెప్పారు. ఏడేండ్లుగా డీఎస్సీ లేదనీ, ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.40 వేల కోట్లు పెండింగ్ బిల్లులున్నాయనీ, ఆరు పథకాల అమలుకు రూ.53 వేల కోట్లు కేటాయించారని చెప్పారు. ఆ నిధులను ఎలా సర్దుబాటు చేస్తారని ప్రశ్నించారు.

విద్యావ్యవస్థను నాశనం చేసిన బీఆర్ఎస్ : బల్మూరి వెంకట్

విద్యావ్యవస్థను పదేండ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని కాంగ్రెస్ సభ్యుడు బల్మూరి వెంకట్ విమర్శించారు. ఫీజురీయింబర్స్‌మెంట్‌ను గాలికొదిలేశారని చెప్పారు. తద్వారా విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశలను అడియాసలు చేసిందన్నారు. తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. విద్యారంగానికి రూ.21,389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు, వర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు కేటాయించిందని చెప్పారు.

బీజేపీ ఎల్పీ నేతగా మహేశ్వర్‌రెడ్డి

- డిప్యూటీలుగా శంకర్, వెంకటరమణారెడ్డి
- మండలి పక్షనేతగా బీవీఎన్.రెడ్డి
- అధికారికంగా ప్రకటించిన కిషన్‌రెడ్డి, స్పీకర్, చైర్మెన్‌కు లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తర్జనభర్జనల మధ్య ఎట్టకేలకు శాసనసభలో బీజేపీ పక్ష నేతగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ఆ పార్టీ నియమిం చింది. శాసన మండలి పక్ష నేతగా ఏవీఎన్ రెడ్డిని ప్రకటించింది. ఈ మేర కు బుధవారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి ఉత్తర్వు లు జారీ చేశారు. నియామకాలకు సంబంధించి స్పీకర్‌కు, మండలి చైర్మెన్‌కు లేఖలు పంపారు. శాసనసభలో బీజేపీ ఎల్పీ నేతలుగా పాయల్ శంకర్, కె. వెంకట రమణారెడ్డిని ఎంపిక చేశారు. బీజేపీ ఎల్పీ కార్యదర్శిగా రామారావు పటేల్‌ను, చీఫ్ విప్‌గా పాల్వాయి హరీశ్‌బాబును, విప్‌గా ధన్‌పాల్ సత్య నారాయణ గుప్తా, కోశాధికారిగా పి. రాకేశ్‌రెడ్డిని ప్రకటించింది.

నిర్మల్ నుంచి గెలుపొందిన మహేశ్వర్‌రెడ్డి గతంలో పీఆర్పీ నుంచి ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. ఆయా పదవులు పొందిన వారంతా తొలిసారి సభకు ఎన్నికయ్యారు. అసెంబ్లీలో బీజేపీకి ఎనిమిది మంది సభ్యులుండగా సీనియర్ శాసన సభ్యు లు రాజాసింగ్ తప్ప మిగతా వారంద రికీ ఏదో ఒక పదవిని కట్టబెట్టడం గమనార్హం. రాజాసింగ్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ప్రకటించకపోవడంపై ఆయన అసంతృప్తితో ఉన్నట్టు తెలిసింది. మండలిలో బీజేపీ పక్ష నేతగా ఏవీఎన్ రెడ్డి వ్యవహరించనున్నారు. ఈయన హైదరాబాద్- రంగారెడ్డి- మహబూ బ్‌నగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి గెలిచిన విషయం విదితమే.